ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 19 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 339 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ





# 30 ఏళ్ల కల సాకారం..

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం..

**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**


ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

3 గ్రూపులుగా వర్గీకరణ..రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను

## బెట్టింగ్ యాప్‌లపై

# ఫైటింగ్!

-సోషల్ మీడియాలో భారీ స్పందన
-ఇన్‌ఫ్లుయెన్సర్లూ జాగ్రత్త
-కాసులకు కక్కుర్తిపడి మోసపూరిత
-యాప్‌లకు ప్రచారం చేస్తే కటకటాలే
-ఒకే రోజు 11 మందిపై కేసులు.. నోటీసులు
-మంచు లక్ష్మిపైనా కేసుకు రంగం సిద్ధం?
-కేసుల భయంతో దిగొస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లు
-ప్రచారం చేయబోమంటూ సెల్ఫీ వీడియోలు!
'సే నో టూ బెట్టింగ్ యాప్స్' హ్యాష్‌ట్యాగ్‌తో బెట్టింగ్ నివారణ ఉద్యమం






## 'పది' పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు ఏప్రిల్ 2న ముగియనున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 12,516 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 6,618 మంది బాలురు, 5,898 మంది బాలికలు ఉండగా, 23 మంది ప్రైవేట్‌గా పరీక్షలు రాస్తున్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కరీంనగర్ టౌన్, మార్చి 18: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు ఏప్రిల్ 2న ముగియనున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 12,516 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 6,618 మంది బాలురు, 5,898 మంది బాలికలు ఉండగా, 23 మంది ప్రైవేట్‌గా పరీక్షలు రాస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## హైడ్రా పేరిట లావాదేవీలు చేస్తే

# కఠిన చర్యలు..

**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**

హైడ్రా పేరు చెప్పి లావాదేవీలకు, అవకతవకలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలుంటాయని హైడ్రా హెచ్చరించింది. ఈ మేరకు గతేడాది సెప్టెంబరు 3వ తేదీన హైడ్రా స్పష్టమైన ప్రకటన చేసింది. అవకతవకలు జరిగినట్టు ఆధారాలుంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కోరారు. లేని పక్షంలో ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ విభాగానికి, స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అవకతవకలు




## బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ

# కేసు నమోదు



**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్

## విద్యుత్ డిమాండ్‌కి తగినట్లుగా బొగ్గు

# ఉత్పత్తి, రవాణా పెరగాలి

**అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి**
**ప్రతీ ఉద్యోగి 8 గంటల పాటు**
**పనిచేసేలా చర్యలు తీసుకోండి**
**అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం**


హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)

తెలంగాణ తోపాటు దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు%ొ%. బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరూ జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50 రేకుల వరకు బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో



## మహారాష్ట్రలో వేడెక్కిన

# రాజకీయం



ముంబయి, మార్చి 18:

అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ఏడాది కూడా కాకుండానే మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. బీజేపీలో చేరేందుకు శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఢిల్లీలో ప్రధాని మోదీని కలిశారంటూ మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏకనాథ్ షిండే చేసిన ఆరోపణలు తీవ్ర దుమారాన్ని రేపాయి.ఈ వ్యాఖ్యలపై ఉద్ధవ్ ఠాక్రే మంగళవారం ముంబయిలో స్పందించారు. షిండే ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. తాను ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యానని.. ఆ సమయంలో షిండే ఆక్కడ చెత్తబుట్టలో ఉండి ఉన్నారంటూ ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. 2022లో మహారాష్ట్రలో ప్రభుత్వం కూలిన సమయానికి ముందు శివసేన పార్టీలో ఏకనాథ్ షిండే కేవలం

# బెట్టింగ్ యాప్‌లపై ఫైటింగ్!

హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)

బెట్టింగ్ యాప్‌లకు వ్యతిరేకంగా సీనియర్ ఐపీఎస్, టీజీఎస‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రారంభించిన ఉద్యమం ఉధృతరూపం దాల్చింది. మోసపూరిత యాప్‌ల తరపున ప్రచారం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదవుతున్నాయి. "భారత ఆర్థిక వ్యవస్థను, యువత భవిష్యత్తును ధ్వంసం చేస్తున్న బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండండి. కాసులకు కక్కుర్తిపడి బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్లపై పోలీసులకు ఫిర్యాదు చేయండి" అని సజ్జనార్ ఇచ్చిన పిలుపునకు ఫలితం వస్తోంది. 'సే నో టూ బెట్టింగ్ యాప్స్' హ్యాష్ ట్యాగ్‌తో బెట్టింగ్ నివారణ ఉద్యమాన్ని కొనసాగిద్దామంటూ పిలుపునిచ్చారు. "ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ మహమ్మారిని అరికట్టడానికి ఎవరి అనుమతీ అక్కర్లేదు. సమాజంలో మార్పు తీసుకురావాలనుకుంటే ఇలానే ముందుకు సాగండి. మనమంతా కలిసి సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి వ్యతిరేకంగా పోరాడదాం. అనేక మంది ప్రాణాలను కాపాడదాం. ఈ సందేశాన్ని విస్తృతంగా చేరవేయండి" అనేసజ్జనార్ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా ప్రచారంలోకి వచ్చాయి. ఫలితంగా మోసపూరిత యాప్‌లకు ప్రచారం చేస్తున్న 11 మంది ఇన్‌ఫ్లూయెన్సర్లపై ఒకేరోజు పోలీసులు కేసులు నమోదు చేశారు. సజ్జనార్ తాజా ఉద్యమంతో ఇన్‌ఫ్లూయెన్సర్లు దిగొచ్చారు. ఇకపై బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేయబోమని ప్రకటిస్తున్నారు.

ప్రమోషన్లతో సంపాదన ఇలా..

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల ప్రమోటర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా రు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌తో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తున్నాయి. దీంతో కొం దరు డబ్బు సంపాదనకు దీన్ని సులువైన మార్గంగా ఎంచుకుంటున్నారు. అదేసమయంలో వారి ప్రచా రం చూసి.. బెట్టింగ్ యాప్‌ల్లో డబ్బులు పెట్టి సర్వం కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. తర్వాత రుణ భారం ఎక్కువ కావడంతో తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు ఉన్నాయి. ఈ యాప్‌ల్లో ఓ వ్యక్తి చేసిన డిపాజిట్‌పై పర్సంటేజీలు, కమీషన్లను ప్రమోటర్లకు ఇస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా కొందరు రోజుకు రూ.లక్షల్లో సంపాదిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం ద్వారా ఎంత ఎక్కువ మందితో డిపాజిట్ చేయిస్తే అంత ఎక్కువ కమీషన్ వస్తుంది. దీంతో ఎక్కువమంది ఈ యాప్‌లకు ప్రచారం చేస్తున్నారు. ఇన్‌ఫ్లూయెన్సర్లు చాలామంది టెలిగ్రామ్‌లో గ్రూపులు సృష్టిస్తున్నారు. తర్వాత ఆ గ్రూపులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారు. మొదట యాప్‌లో జాయిన్ అయితే బోనస్ వస్తుందంటూ బెట్టింగ్ యాప్‌లో రిజిస్ట్రేషన్ అయ్యేలా ఆకర్షిస్తుంటారు.

నటి మంచు లక్ష్మి ప్రమోషన్

కొందరు సినీ నటులు కూడా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా నటి మంచు లక్ష్మి యోలో24/7 యాప్‌ను ప్రమోట్ చేసినట్లు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆమెపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

# 30ఏళ్ల కల సాకారం

గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టుకుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది.

వర్గీకరణ ఎందు కోసం..

2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటుందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మందా క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారు' అని అన్నారు.

## ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ నాయకులతో ప్రధానిని కలిసేందుకు అపాయింట్ మెంట్ కోరుతూ ఆ లేఖ రాశారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో రెండు బిల్లులు ప్రవేశ పెట్టారు. ఆ రెండు బిల్లులు అమోదం పొందాయి. ఈ నేపథ్యంలో బిల్లులకు కేంద్రం మద్దతు కోరేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో విజ్ఞప్తి చేశారు. సోమవారం అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధనకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు.ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 56.36 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చెప్పినట్లే.. తెలంగాణలో కులగణన చేశామన్నారు. గతేడాది ఫిబ్రవరి 4న కేబినెట్‌లో తీర్మానం చేశామని చెప్పారు.

# హైడ్రా పేరిట లావాదేవీలు చేస్తే కఠిన చర్యలు..

నిజమైన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతో పాటు.. కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు.

ప్రత్యక్షంగా కాని.. పరోక్షంగా కాని హైడ్రా పేరును వినియోగించుకుని వసూళ్లకు పాల్పడినా, అవకతవకలు చేసినా వారిపైనా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇప్పటికే పలువురిపై కేసులు కూడా పెట్టామన్నారు.

నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తున్నట్టు ఏవైనా ఫిర్యాదులుంటే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గారు తమ దృష్టికి కాని, ఏసీబీ, విజిలెన్స్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చన్నారు.

వంశీరాం బిల్డర్లపై ఎమ్మెల్యే ఫిర్యాదు అందలేదు..

గత సంవత్సరం 18.8.24న, 21.12.24 తేదీల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నుంచి హైడ్రాకు రెండు ఫిర్యాదులు అందాయి. ఖాజాగూడలోని తౌతానికుంటలో నీరు నిలిచిపోవడం వల్ల.. గ్రీన్‌గ్రేస్ అపార్టుమెంట్ సెల్లార్‌లోకి నీరు చేరుతోందనేది ఒకటి కాగా.. తౌతానికుంట నిండిన తర్వాత వరద నీరు భగీరథమ్మచెరువుకు వెళ్లడంలేదనేది రెండోది.

ఈ రెండు ఫిర్యాదులపైన కూడా నేరుగా తానే రెండు సార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకున్న విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. పైనుంచి వచ్చిన వరదను తౌతానికుంటకు తర్వాత భగీరథమ్మ చెరువులోకి వెళ్లే అవకాశాలను పరిశీలించారు. భగీరథమ్మ చెరువులో ఆక్రమణలు గత ఏడాది డిసెంబరు చివరి వారంలో హైడ్రా తొలగించింది.

వంశీరాం మ్యాన్‌హట్టన్ ప్రాజెక్టుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఈ విషయంలో వారి వద్ద ఏమైనా ఫిర్యాదు ఉంటే వాట్సప్‌లో అయినా పంపితే పరిశీలిస్తాం. గతంలో ఎమ్మెల్యే వాట్సాప్‌లో సమస్యను చెబితే స్పందించాం కూడా. ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు ప్రాధన్యత ఉంటుందన్నారు.

ఫిర్యాదు ఎవరిదైనా తక్షణ స్పందన :

ఫోన్‌లు వస్తే వెంటనే మాట్లాడి సమస్య తెలుసుకోవడం.. ఒక వేళ సమావేశాల్లో ఉన్నప్పుడు ఫోను లిఫ్ట్ చేయలేకపోయినా.. ఫిర్యాదుదారులు మెసేజ్ పెడితే స్పందించడం సర్వసాధరణంగా జరుగుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలోనే కాకుండా.. పని దినాల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యేల ఫిర్యాదులకే స్పందన కరువా అని అనిరుధ్‌రెడ్డి ఆరోపణలు చేసినట్టు వచ్చిన వార్తల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ వివరణ ఇచ్చారు.

ఫిర్యాదులపై వెంటనే చర్యలు:

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై హైడ్రా వెంటనే స్పందిస్తుంది. నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటోంది. ఫిర్యాదులపై హైడ్రా వెంటనే స్పందిస్తుందని ప్రజలు గ్రహించారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తే దశాబ్దాల సమస్యలకు కూడా వెంటనే పరిష్కారం లభిస్తుందని ప్రజలు నమ్ముతున్నారు.

ఇలా హైడ్రాకు 9800ల ఫిర్యాదులందాయి. వీటిలో చాలా వరకు పరిష్కారమయ్యాయి. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, సాంకేతికంగా, క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని సమస్యలు పరిష్కారానికి సమయం తీసుకోడానికి ఇవే కారణాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.

ఫిర్యాదులపై సమీక్ష:

ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకూ నిర్వహించే ప్రజావాణిలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలిస్తారు. ఫిర్యాదు దారుల ముందే.. గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ ఇమేజెస్, సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల ఆధారంగా.. అప్పటికప్పుడే సమస్యపై చర్చించి.. సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగిస్తారు.

అక్కడితో ఆగకుండా.. ఫిర్యాదుల పరిష్కారం ఎంతవరకు వచ్చిందనేది వారంలో రెండు రోజులు కమిషనర్ సమీక్షిస్తారు. కొన్ని పిర్యాదులపై నేరుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ

# కేసు నమోదు

డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్స్‌కు శంకుస్థాపన చేశారు.

అడ్డుకోవడంతో..

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

కార్పొరేటర్ సీరియస్

అరెస్ట్ టైమ్‌లో రఘువీర్‌తో పాటు పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వాళ్లను పరామర్శించేందుకు అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ వచ్చారు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్‌పై సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్ నేతల మీద దాడుల వెనుక ఆయనే ఉన్నారని ఆరోపించారు. బీజేపీ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, వంగ మధుసూధన్ నడుమ హనీమూన్ నడుస్తోందన్నారు. హస్తినాపురం కార్పొరేటర్‌తోనూ హనీమూన్ నడుస్తోందని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్ సుజాత నాయక్ ఖండించారు. సుధీర్ రెడ్డి మీద అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎల్బీనగర్ పీఎస్‌లో కంప్లయింట్ చేశారు.

# పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఒక్కో కేంద్రానికి ఒకరు చొప్పున 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 73 మంది డిపార్టుమెంట్ అధికారులు, 73 మంది అదనపు డిపార్టుమెంట్ అధికారులను నియమించారు. వారి పర్యవేక్షణలో జరిగే పరీక్షలకు 694 మందిని ఇన్విజిలేటర్లను నియమించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను అరగంట ముందు నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి అరగంట ముందే చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అధికారులు సూచిస్తున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలులో ఉంటుంది. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. డ్యుయల్ డెస్క్‌లు, తాగునీరు, గాలి వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్యసిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ అధికారులు, అదనపు డిపార్టుమెంట్ అధికారుల పర్యవేక్షణతోపాటు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు.

ఫ హాల్ టికెట్‌ను విద్యార్థి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం

కలెక్టర్ అధ్యక్షతన పదో తరగతి పరీక్షల నిర్వహణపై మూడుసార్లు సమావేశాన్ని నిర్వహించి విద్యా, రెవెన్యూ, పోలీసు, వైద్యశాఖ అధికారులకు మార్గదర్శనం చేయడంతో ఆయాశాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశాయి. జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్ నుంచి విద్యార్థి స్వయంగా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థి పుట్టిన తేదీ, ఆధార్‌కార్డు నంబర్ నమోదు చేసి హాల్ టికెట్ వస్తుంది. ఇందుకు సంబంధించి డీఈవో కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే డెస్క్‌ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్‌విఎస్ జనార్ధన్‌రావు తెలిపారు. ఈ యేడు వంద శాతం ఫలితాలను సాధించే విధంగా పక్కా ముందస్తు ప్రణాళికతో విద్యాబోధన చేయడంతోపాటు నిపుణులతో సబ్జెక్టులవారిగా విద్యార్థుల సందేహాలను కూడా నివృత్తి చేశామని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబోమన్నారు. హాల్ టికెట్, ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్ షార్ప్‌నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను మాత్రమే తీసుకు వెళ్లవచ్చని చెప్పారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈవో తెలిపారు.

### మహారాష్ట్రలో వేడెక్కిన

# రాజకీయం

చిన్న నాయకుడని ఈ సందర్భంగా ఉద్ధవ్ ఠాక్రే గుర్తు చేశారు.

ప్రధాని మోదీకి ఠాక్రే క్షమాపణలు

శాసన మండలిలో డిప్యూటీ సీఎం ఏకనాథ్ షిండే మాట్లాడుతూ.. న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సమావేశమయ్యారన్నారు. ఈ సందర్భగా బీజేపీతో తాము మళ్లీ కలవలనుకొంటున్నట్లు మోదీతో ఠాక్రే చెప్పారన్నారు. కానీ ఉద్ధవ్ ఠాక్రే ముంబయి తిరిగి వచ్చిన తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నారన్నారు. మరోవైపు ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన నేత అనిల్ పరబ్‌పై సైతం డిప్యూటీ సీఎం ఏకనాథ్ షిండే కీలక ఆరోపణలు గుప్పించారు. నోటీసులు అందుకున్న అనిల్.. తానను కేసుల నుంచి తప్పిస్తే బీజేపీలో చేరతానంటూ రహస్య మంతనాలు జరుపుతూన్నారని విమర్శించారు.

ఠాక్రే ఎదురు దాడి

షిండే ఆరోపణలను థాకరే తీవ్రంగా ఖండించారు. షిండే తిరుగుబాటును సమర్థించుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. అయినా గతంలో ఏమి జరిగిందో చెప్పే బదులు.. అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రానికి ఏం చేశారనే అంశంపై దృష్టి పెట్టాలంటూ షిండేకు హితవు పలికారు.

గతేడాది నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు..

మొత్తం 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు.. గతేడాది నవంబర్‌లో జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ఓటరు మహా వికాస్ అఘాడీకి పట్టం కట్టారు. దీంతో ఆ కూటమికి 235 స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్. డిప్యూటీ సీఎంలుగా ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ బాధ్యతలు చేపట్టారు. ఇక మహాయుతి కూటమి ఎన్సీపీ (శరద్ పవార్), కాంగ్రెస్ పార్టీ, శివసేన (ఉద్ధవ్ వర్గం) ఈ ఎన్నికల్లో అతి తక్కవ సీట్లను గెలుచుకొంది.

# విద్యుత్ డిమాండ్‌కి తగినట్లుగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి

అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు.

ముఖ్యంగా చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం, మజ్జిగ సరఫరాకు ఏర్పాట్లు చేసుకోవడం, రెస్టు షెల్టర్ల వద్ద కూలర్లను, అన్ని యంత్రాల్లో ఏసీ సరిగా పనిచేస్తుందా లేదా పరిశీలించాలన్నారు. రానున్న మూడు నెలల్లోనూ విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, రవాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్టులను ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు.

ఈ ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందే చేరుకున్న కిష్టారం ఓసీ, పీకే ఓసీ-4, జీడీకే-5 ఓసీ, ఆర్జీ ఓసీ-2, ఆర్ కే -6 ఇంక్లైన్, ఆర్కే న్యూటెక్, ఎస్సార్పీ ఓసీ-2 గనుల అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. కంపెనీ ఆస్తుల పరిరక్షణకు ఎస్టేట్స్, రక్షణ విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కంపెనీలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి కూడా భోజన విరామం మినహా మిగిలిన 8 గంటల సమయాన్ని పూర్తిగా కంపెనీ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేసేలా ప్రతీ ఒక్క అధికారి చైతన్య పరచాలని పునరుద్ఘాటించారు. డ్యూటీల విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నా, మస్టర్ పడి బయట తిరుగుతున్నట్లు తెలిసినా వారిపై వెంటనే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వాళ్లు ఎవరైనా సరే ఉపేక్షించొద్దన్నారు. కంపెనీ మరో వందేళ్లు మనుగడ సాగించాలంటే పని సంస్కృతి మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్టీపీపీలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సీఎండీ హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాల్ ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.



## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్పు నిర్ణయం పట్ల నిరసన...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పేరుని మార్చాలని తీసుకునే నిర్ణయాన్ని మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పేరు మార్చే నిర్ణయం తీసుకోవడం పట్ల

ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం పొట్టి శ్రీరాములు రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య మహాసభ జిల్లాసెక్రెటరీ వనమా కిరణ్ కుమార్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, వైరా కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, వజినేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాద్ రావు, వైరా మండల పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ధారా వెంకటకృష్ణ సముద్రాల మురళీకృష్ణ జల్లా అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాల కోసం పోరాటాలు తప్పవు..

**జర్నలిస్టుల గుర్తింపు పై సీఎం వ్యాఖ్యలను బలపరుస్తున్నాం..**
**టి యు డబ్ల్యు జే (ఐ జేయు )**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 18 (అక్షరంన్యూస్)

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిటిషన్ కార్డులు, హెల్త్ కార్డుల సమస్యలపై పోరాటాలు చేయక తప్పదని టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ అన్నారు. మంగళవారం వైరాలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మం జిల్లా టి యుడబ్ల్యూజే ఐజేయు మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆ సంఘం ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో నిర్వహించేందుకు నాయకత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా రామ్ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐ జె యు ఆధ్వర్యంలో గొప్ప గొప్ప పోరాటాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు జర్నలిస్టుల సమస్యలపై ఐజేయు నాయకత్వంలో పోరాటాలు జరుగుతున్నాయని టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధంగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. ఒక గొప్ప సంఘంలో పనిచేస్తున్న మనం క్రమశిక్షణతో ఉండాలని విలువలతో కూడిన జర్నలిజాన్ని అలవర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా మహాసభలు రాజకీయ చైతన్యం కలిగిన గొప్ప గొప్ప నేతలను అందించిన వైరాలో నిర్వహించాలని సంఘం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ సొంత పట్టణమైన వైరాలు
జరగబోతున్న మహాసభలు గొప్పగా నిర్వహించాలని ఆయన సంఘ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

.... నిజమైన జర్నలిస్టుపై సీఎం వ్యాఖ్యలను బలపరుస్తున్నాం...

ప్రస్తుత పరిస్థితుల్లో కొంతమంది జర్నలిస్టుల పేరుతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని నిజమైన జర్నలిస్టులను జర్నలిస్టు సంఘాలు గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం ద్వారా నిర్ధారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తమ సంఘం బలపరుస్తుందని రామనారాయణ పేర్కొన్నారు. విలువలతో

కూడిన జర్నలిజం బలపడాలని జర్నలిస్టులు క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్నందున తమ గౌరవాన్ని తాము నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. అందుకే సంఘ సభ్యత్వం ఇచ్చే సందర్భంలో ఆ జర్నలిస్టు యొక్క గుణగణాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున సభ్యత్వం సంఖ్యను చూపించుకోవడం ముఖ్యం కాదని విలువలు ఉన్న జర్నలిస్టులను చేర్చుకోవడం ద్వారా మంచి విలువలు ఉన్న సంఘంగా మనకున్న గుర్తింపు దెబ్బతినకూడదని ఆయన అన్నారు. అవసరమైతే సీఎం సూచించినట్లు నిజమైన జర్నలిస్టులకు తమ సంఘం గుర్తింపు కార్డులను కూడా ఇస్తుందని ఆయన అన్నారు. కొంతమంది జర్నలిస్టులు సాటి





జర్నలిస్టుల మీద పోరాటాలు చేస్తున్నారని ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వాల మీద తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంలో జర్నలిస్టులను ఆటో డ్రైవర్లు ట్రక్ డ్రైవర్లతో సమానం చేసిందని అటువంటి మౌలికమైన సమస్యలపై పోరాడాలని ఆయన అన్నారు. మహాసభలకు సంబంధించి కార్యాచరణ ఏ విధంగా ఉండాలి సబ్ కమిటీలు వేసుకోవడంతో సహా అనేక సూచనలు చేశారు ఈ సందర్భంగా రామ్ నారాయణ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు ఇంకా రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులతో కలిసి జిల్లాలోని నియోజకవర్గ ఇన్చార్జిలకు సభ్యత నమోదు పుస్తకాలను అందజేశారు. ఇళ్ల స్థలాల సమస్యను రాష్ట్ర
కమిటీ ఎప్పుడు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కరించాలని కోరుతున్నామని అందరికీ ఇండ్ల స్థలాలు సాధించడమే లక్ష్యంగా పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. హెల్త్ కార్డు విషయంలో
ఇటీవలే హెల్త్ మినిస్టర్ ను కలిసి రాష్ట్ర నాయకత్వం చర్చించామని ఒక జర్నలిస్టుకు సంబంధించి కార్పొరేట్ వైద్యం చేయించి హెల్త్ కార్డు పై సుమారు 5 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు
మాటేటి వేణుగోపాల్, ఖాదర్ , ఖమ్మం నగర అధ్యక్షులు మైస పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దీన్, తాతా శ్రీనివాసరావు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఏపూరి రాజారావు, , కొత్త వెంకటేశ్వరరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు
దాసరి శ్రీనివాసరావు పులి కృష్ణార్జునరావ్ మోటపోతులు బాబురావు ప్రసన్నన్
వైరా డివిజన్ నాయకులు అక్కిశెట్టి రవితేజ, గొల్లమందల విజయ్, డి.సీతారాములు,
లక్ష్మణాచారి గోవిందా చారి, బహదూర్, రవీందర్ అబ్బురి హరి, శ్రీకాంత్, హతావుల్లా ప్రేమ్ కుమార్ ,కృష్ణ, శ్రీకాంత్, మహేష్, సామినేని శ్రీనివాసరావు, మధిర డివిజన్ నాయకులు యోగి, పి. బాలస్వామి, పాలేరు డివిజన్ నాయకులు నాగేశ్వరరావు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికుల చలో ఢిల్లీ జయప్రదం చేయండి ...వై విక్రమ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)

ఆటో, కారు, ట్రాక్టర్ లారీ ,గూడ్స్, ఆటోమొబైల్ మెకానిక్స్, పెట్రోల్ బంకు వర్కర్లు, షోరూం వర్కర్లు , పంచర్ షాపు వర్కర్లు టు వీలర్, కారు, లారీ, జెసిబి, వాహనాలు మెకానిక్స్ ,రవాణా రంగం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 ఛలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐఆర్ టి డబ్ల్యుఎఫ్- సిఐటియు జిల్లా కార్యనిర్వక అధ్యక్షుడు వై.విక్రమ్, జిల్లా కార్యదర్శి జె.ఉపేంద్ర కోరారు. మంగళవారం సుందరయ్య భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడారు. వ్యవసాయం తర్వాత ఉపాధి అవకాశాలను కల్పించటంలో ట్రాన్స్ పోర్ట్ రంగం రెండవ స్థానంలో ఉంది. రవాణా లేని సమాజం ఊహించలేము అని పేర్కొన్నారు అటువంటి ముఖ్యమైన మరియు కీలకమైన రంగం నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది అని, డీజిల్ ధరలు, బీమా
ప్రీమియం మరియు టోల్ ఛార్జీల అసాధారణ పెరుగుదల వల్ల ఈ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు గత కొంత కాలంగా పెండింగ్ లో వున్నాయి అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ట్రాన్స్ పోర్ట్ రంగం కార్మికుల పరిస్థితి మరింత దిగజారిందని ఆరోపించారు మోటార్ వెహికల్ సీ చట్టం 2019 దీనికి ఆజ్యం పోసింది అని భారతదేశంలో అన్నిరకాల వాణిజ్య వాహనాల యాజమాన్యంలో దాదాపు
90% మంది స్వంత వాహన యజమాని
మరియు డ్రైవర్ (స్వయం ఉపాధి)గా ఉన్నారు. అని, నిర్వహణ ఖర్చు పెరిగింది మరియు ఆదాయం చాలా తక్కువగా ఉండేది అని, బతుకుదెరువు కోసం నానా అవస్థలు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 24 ఛలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# కర్నవల్లి పాఠశాలలో టీబీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన..

**విద్యార్థులకు క్షయ నిర్మూలన సామాజిక బాధ్యత..**






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 18 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కర్నవల్లి గ్రామంలోనీ జిల్లా పరిషత్ స్కూల్ నందు జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్కూల్ పిల్లలకు టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి వ్యాధి లక్షణాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్మూలనను విద్యార్థుల యొక్క బాధ్యత గురించి వివరించి విద్యార్థులకు క్షయ నిర్మూలన సామాజిక బాధ్యత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించే మొదటి ద్వితీయ బహుమతులను సర్టిఫికెట్స్ అందించారు. అదేవిధంగా ఈ విద్యార్థులకుజీవన శైలిలో మార్పుల వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించడం జరిగినది విద్యార్థులు బాల్య దశ నుంచి వ్యాయాయము మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని తెలియజేసి మత్తు పదార్థాలకు అదే విధంగా నిల్వ ఉన్న ఆహార పదార్థాలు కూల్డ్రింకులు మొదలైన వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా ఉండాలని సెల్ ఫోన్ కి దూరంగా ఉండాలని తెలిపారు. శరీరం మీద ఎటువంటి స్పర్శ లేని రాగి వర్ణపు మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి వివరించారు.
ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య, టీబీ చికిత్స సూపర్వైజర్వై సురేష్, స్కూల్ హెడ్ మాస్టర్ ఝాన్సీ , పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎం ఆదిలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి ప్రజాదరణ భేష్.

**ప్రజలపక్షం వహించే పార్టీలనే జనం ఆదరిస్తారు.**
**సిపిఐ వందేళ్ల ఉత్సవాలు దేశవ్యాపితంగా ఘనంగా నిర్వహిస్తున్నాం.**
**ప్రజా ఉద్యమాల నిర్వహణలో భద్రాద్రి జిల్లా ఆదర్శం.**
**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 18 / అక్షరం న్యూస్ -:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకే ప్రజాదరణ మెండుగా ఉందని, ప్రజలపక్షం వహించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. జగదల్పూరులో సమావేశం ముగించుకొని కొత్తగూడెం మీదుగా విజయవాడ వెళుతున్న క్రమంలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' సందర్శించి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతో సమావేశమయ్యారు. జిల్లా రాజకీయ పరిస్థితలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే ప్రజా పోరాటాలకు రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా ఆదర్శ%శీ%గా నిలుస్తోందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎందరో జాతీయ నాయకులను కమ్యూనిస్టు పార్టీకి అందించిందని, ప్రజా ప్రతినిధులుగా ప్రజా గొంతుకను వినిపించే నేతలను చట్టసభలకు పంపిందన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లాలో పార్టీ విస్తరణకు, ప్రజా ప్రతినిధిగా ప్రజా సమస్యల పరిస్కారంకోసం నిత్యం శ్రమిస్తుండటం హర్షణీయమన్నారు. జిల్లాలో ఉన్న పోడుభూముల సమస్యపై, పేదలకు నివేశన స్థలాలు కోసం, రైతాంగ, కార్మిక సమస్యలపై భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలమైన ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. సకాలంలో 2025 సభ్యత్వం పూర్తి చేసి రాష్ట్ర కేంద్రానికి అందించడంపట్ల జిల్లా నాయకత్వాన్ని అభినందించారు. సిపిఐ వందేళ్లు పూర్తిచేసుకుంటున్న





సందర్భంగా దేశవ్యాపితంగా శత వసంతోత్సవాలు జరుగుతున్నాయని డిసెంబర్ 26వరకు ఉత్సవాలు జరుపుతామన్నారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రాల స్థాయిలో భారీ భహిరంగ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయన వెంట సిపిఐ జాతీయ నాయకులు రామకృష్ణ పాండే, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, స్థానిక నాయకులు ఉన్నారు.

# భవానీ కాలనీ పార్కు,టెంపుల్,వాటర్ ట్యాంక్ స్థలాలను పరిశీలించిన హైడ్రా

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 18/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని భవాని కాలనీలో పార్కు స్థలం, టెంపుల్ స్థలం, వాటర్ ట్యాంక్ స్థలాన్ని పరిరక్షించాలనే అభ్యర్థనపై అధికారులు స్పందించారు. గత సోమవారం ప్రజావాణి ద్వారా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలియజేశారు. కాలనీవాసులు ఆయా స్థలాలపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో హైడ్రా టీం భవానికాలనీని సందర్శించి, ఆయా స్థలాల స్థితిని పరిశీలించారు. స్థల పరిమితులు, భూస్వామ్య వివరాలు, భవిష్యత్‌లో ఈ స్థలాలను అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాథమిక అధ్యయనం ప్రారంభించారు. అందులో భాగంగా పార్కు స్థలం, టెంపుల్ స్థలం, వాటర్ ట్యాంక్ స్థలాలను పరిరక్షించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని హైడ్రా ఇన్స్పెక్టర్ తిరుమలేష్ హామీ ఇచ్చారు. అక్రమ నిర్మాణాలు ఎదురైతే వెంటనే నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. హైడ్రా అధికారుల చర్యలు భవిష్యత్‌లో కాలనీ అభివృద్ధికి దోహదపడతాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమం లో భవాని కాలనీ వాసులు అశోక్, శ్రీనివాస్, మహేష్, పరిమళ రాజ్, రవి బొల్లా, నాగేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మనోజ్, వినోద్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# భరతనాట్యంలో ఉగాది బాల పురస్కారం.. అందుకున్న...వడ్డే రామారావు మనవరాలు లిఖిత సాయిశ్రీ.. హైదరాబాదు రవీంద్ర భారతిలో అవార్డు అందజేత..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 18 (అక్షరంన్యూస్)

భరతనాట్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, లీలావతి మనవరాలు చిన్నారి లిఖిత సాయిశ్రీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా ఉగాది బాల పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారి లిఖిత సాయి శ్రీ భరతనాట్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డును సొంతం చేసుకుంది. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా ఉగాది బాల పురస్కార్ అవార్డు అందుకున్నారు. చిన్నారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భరతనాట్య గురువు కనతాల ఫణి, నిహారిక తదితరులు పాల్గొన్నారు



# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు.

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)

వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. పాత కక్షల నేపథ్యంలో 19.2.2023న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు ను అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు - రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు శివతోపాటు అతడి తల్లి రమాదేవి, తండ్రి అర్జునరావు, నూతలపాటి నారాయణరావు, పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం
ఎ1 శివ, ఎ5 రంగారవులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా హనోక్ (సీఐ), రఘు (ఎస్సై), సిడిఓ మల్లికార్జునరావు సహకరించారు. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.



# మణికొండ మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరిస్తాం





## -బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 18/ అక్షరం న్యూస్ :

ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ ఎస్ పార్టీ చొరవతో పని చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ తెలిపారు. మంగళవారం మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని వినాయక్ నగర్ కాలనీ ఫేస్ 1 ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ ఎస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పుప్పాలగూడ నుండి నార్సింగి వెళ్లే ప్రధాన రహదారి బీఆర్సీ నుంచి వచ్చే వర్షపు నీరు, వేరే వైపు అల్కాపూర్ టౌన్షిప్ రహదారి నుండి వచ్చే వర్షపు నీరుతో పాటు రెండు పక్కల నుండి బురద, చెత్తకుప్పలు మొత్తం కాలనీ చిట్ట చివరికి చేరి, మురుగు నీటి వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఆ నీరు ఇళ్లను ముంచెత్తుతున్నట్లు తెలిపారు. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు వివరించారు. ఈ మేరకు అల్కాపూర్ టౌన్షిప్ నుండి వినాయక నగర్ ఫేస్ 2 దగ్గర ఉండే ప్రధాన రహదారిని కలిపే 100 అడుగుల రోడ్డు కొంతమేర అన్యాక్రాంతమై కోర్టులో కేసు నలుగుతోందని, ఈ సమస్య పరిష్కరించాల్సిన హెచ్ఎండిఏ అధికారులు మౌనం వహించడం దారుణమని స్థానికులు తెలుపుతున్నట్లు వివరించారు. మిగిలిన కొద్ది పాటి రహదారి ద్వారా వినాయక నగర్ కాలనీ ఫేస్ 1 రోడ్డులో వెళ్లే వాహనదారులందరికీ స్కూల్స్, ఆఫీసులు ప్రారంభ సమయం, మూసివేసే సమయాల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఎదుర్కొంటున్నట్లు వివరించారు. అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, సంఘం శ్రీకాంత్, బండమీది మల్లేష్, దిలీప్, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యలో పదవ తరగతి కీలకమైంది - మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి







రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 18/ అక్షరం న్యూస్ :

పాఠశాల విద్యలో పదవ తరగతి ఎన్నో అనుభవాలను, తీపి గుర్తులను మిగిలిస్తుందని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిలు అన్నారు. మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి వీడ్కోలు, వార్షికోత్సవ వేడులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు పరీక్షలో కావలసిన నియమ నిబంధనలను విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు నిరంజన్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం నుండి పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను మరిన్ని కల్పించి పదవ తరగతి విద్యార్థులు 100 కు 100% ఉత్తీర్ణత సాధించి ఉత్తమమైన ఫలితాలు రాబట్టాలన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన చదువు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ కే.నరేందర్ రెడ్డి, మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, మాజీ వార్డ్ మెంబర్ రాజేష్, నాయకులు గంగాధర్, ఆనందరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించిన... కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

## పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)

మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని, దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం నాడు అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రిందట రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం చేపట్టి, మేనిఫెస్టిలో ప్రకటించినట్లుగా 56.36% ఉన్న బీసీలకు

విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో అమోధించి, ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు ఇదేవిధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా

కృషి చేయాలని పలికారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బత్తుల వీరబాబు, రాయల నాగ శంకర్ తురకబిక్ష%శీ,



% చల్ల వీరన్న, బండి ఉపేందర్ బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న మామిళ్ల నరసయ్య మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ దేరంగుల తిరపయ్య చింతల వెంకయ్య, మరియు తదితర బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖలో లేబొరేటరీ సౌకర్యాల పరిస్థితేంటి..?

**పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గుర్తించిన వాటిపై చర్యలు చేపట్టారా..?**

**మొబైల్ వెటర్నరీ యూనిట్ల వివరాలేంటి..?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18( అక్షరంన్యూస్)

ఖమ్మం: దేశవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ లో
రోగ నిర్ధారణకు మెరుగైన లేబొరేటరీ సౌకర్యాలు ఉన్నాయా..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. గతంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గుర్తించిన లోటుపాట్లపై బ్లాక్ లేదా జిల్లా స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారని అడిగారు.

దీనికి కేంద్ర పశుసంవర్ధక, పంచాయతీరాజ్
శాఖల సహాయ మంత్రి ఎస్ పీ. సింగ్ బఘోల్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ప్రయోగశాలలు వివిధ రాష్ట్రాల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రాలలో డయాగ్నస్టిక్ సెంటర్లు కలవని తెలిపారు.
రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం లైవ్ స్టాక్ హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం(ఎల్ హెచ్ డీ సీపీ) వెటర్నరీ లాబొరేటరీల స్థాపన, బలోపేతం కోసం మద్దతిస్తున్నట్లు తెలిపారు.
రైతుల ఇంటి వద్దే జీవాలకు రోగనిర్ధారణ,
చికిత్స అందించేందుకు మొబైల్ వెటర్నరీ యూనిట్లు (ఎంవీయూఎస్) దేశవ్యాప్తంగా
4,016 పనిచేస్తున్నాయని అన్నారు.
ఇక తెలంగాణకు సంబంధించి వెటర్నరీ హాస్పిటళ్లు, డిస్పెన్సరీలు, ప్రథమ చికిత్స,
మొబైల్ డిస్పెన్సర్లకు సంబంధించి మొత్తం 2,117 ఉన్నట్లు వివరించారు.



# ఏసిఎఫ్ విధానాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

## -నల్లగొప్పుల హరీష్ గౌడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 18/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ కార్యవర్గ విస్తరణ పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు నల్లగొప్పుల హరీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు అనుకూలమైన నాలుగురు కాలనీవాసులను పిలిపించి ప్రెసిడెంట్గా డిక్లేర్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఐదు ఆరు మంది సభ్యులు తమ వెంట ఒక్కొక్కరు పదిమందిని తీసుకువచ్చి వాళ్లే మిగతా కాలనీలా ప్రెసిడెంట్లని చెప్పి మొత్తం 60 కాలనీ నుంచి ప్రెసిడెంట్లను ఎన్నుకోవడం జరిగిందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. మూడు సంవత్సరాల తర్వాత 20 శాతం కాలనీ సభ్యత్వం లేకుండా అసోసియేషన్ ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు. అసలు ఏసిఎఫ్ విధానాలు ఏంటని ప్రశ్నించారు. తమకు ఏసీఎఫ్ పట్ల విశ్వసనీయత లేదని, కాలనీవాసులు సైతం తెలుపుతున్నట్లు వివరించారు. ఈ మేరకు త్వరలో తమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

# పొట్టి శ్రీరాములు పేరును తెలుగు యూనివర్సిటీకి తొలగించడం బాధకరం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 18/ అక్షరం న్యూస్ :

తెలుగు మాట్లాడేవారికి రాష్ట్రముండాలని కోరుకున్న వ్యక్తి పొట్టి శ్రీరాములు అని బొడ్డు శ్రీధర్ అన్నారు. తెలుగు భాషకు అంత ప్రాధాన్యం ఇచ్చిన పొట్టి శ్రీరాములు పేరు మీద నెలకొన్న తెలుగు యూనివర్సిటీకి ఆయన పేరుని తీసేయడాన్ని, ఆర్యవైశ్యులను అవమానించే విధంగా ఉందని, ఈ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి కాదు అని, పేరు మార్చామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణకు సంబంధం లేని ఎంతో మంది వ్యక్తుల పేర్లు కూడా మార్చే దైర్యం చేయగలరా అని ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు వైశ్య కులానికి చెందిన వ్యక్తి కాబట్టి వైశ్యులు స్పందించరనే ఆలోచనతోని ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నట్లుగా కనపడుతుందని ఆరోపించారు. సురవరం ప్రతాపరెడ్డి గొప్ప వ్యక్తేనని, తాము కాదనడం లేదని, ఇక్కడ పొట్టి శ్రీరాములు పేరు తీసేసి సురవరం ప్రతాప్ రెడ్డి పేర్లు పెట్టడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. అవసరమైతే సురవరం ప్రతాపరెడ్డి పేరుని మరో యూనివర్సిటీకి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# నార్సింగి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

## -ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.నిరంజన్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 18/ అక్షరం న్యూస్ :

నార్సింగి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎం.నిరంజన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఇన్‌స్పెక్టర్ ఎస్సై ఏ.రాజేష్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ ఏఈ, డీఈ సహకారంతో అల్కాపురి టౌన్ షిప్, వైఎస్ఆర్ కాలనీవాసులతో కలిసి సందర్శించారు. ఈ మేరకు స్థానికంగా ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వెహికల్ స్పీడ్ కంట్రోల్, స్పీడ్ బ్రేకర్ అవసరమైన ప్రాంతాలను గుర్తించామన్నారు. పది రోజుల్లోపు ఆ ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని మున్సిపాలిటీ అధికారులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# జీవిత బీమా పై 18 శాతం జీఎస్టీ తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి..?

**తద్వారా రాష్ట్రాలకు ప్రయోజనాలు చేకూర్చేందుకు సహకరిస్తుందా..?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18( అక్షరంన్యూస్)

ఖమ్మం: ఆరోగ్య బీమా పై 18 శాతం
జీఎస్టీ భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. తద్వారా రాష్ట్రాలకు ప్రయోజనాలు చేకూర్చేందుకు ఎలాంటి విధానాలు అవలంబిస్తారని వివరాలు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.
లి బీమా విధానాల అమలుపై కేంద్ర ప్రభుత్వ పూర్తిస్థాయి నియంత్రణ ఉందని అన్నారు. జీఎస్టీ రేటు తగ్గిస్తే పాలసీదారులకు ప్రయోజనం చేకూరుతుందని.. పోటీ మార్కెట్లో భావిస్తున్నారని తెలిపారు.
అన్ని సేవలు, వస్తువులపై జీఎస్టీ రేట్ల మినహాయింపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సభ్యులతో కూడిన రాజ్యాంగ సంస్థ అయిన జీఎస్టీ కౌన్సిల్ నిర్దేశిస్తుందని అన్నారు.
2024 సెప్టెంబర్ లో ఢిల్లీలో జరిగిన జీఎస్టీ 54వ కౌన్సిల్ సమావేశం సూచన మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓ ఎం) ఏర్పాటు కాగా..2024 డిసెంబర్ లో జై సల్మేర్ లో జరిగిన 55వ సమావేశంలో.. మంత్రుల బృందం సిఫార్సులను ఖరారు చేయడానికి కౌన్సిల్ మరింత సమయం కోరారు.

# పది"విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 18 (అక్షరంన్యూస్)

వైరా:- మండల పరిధిలోని పాలడుగుఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి చదువుతున్న 13 మంది విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు(2000-2001) పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు తరగతిగదిలోనే నిర్ణయించబడుతుందన్నారు. విద్యార్థులను ప్రయోజకులను చేయడంలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషిస్తారన్నారు. లక్ష్యసాధనకు ఎన్నో అవరోధాలను అధిగమించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్, కాకాని వాణి, షేక్ పర్వీన్,పి.కుష్మావతి, ప్రధానోపాధ్యాయులు ఇమ్మానియేల్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం..

- బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా.
- బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్.



హన్మకొండ జిల్లా/పరకాల టౌన్/కామారెడ్డి పల్లి/అక్షరం న్యూస్:విద్యుత్ఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారు బాధితులు రేణుకుంట్ల కుమార స్వామి(ధర్మ), సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు,నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రి, 5 క్వింటాళ్ల బియ్యం,రూ.1 లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాదితులు మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ వాపోయారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.పరకాల తహసీల్దార్ కు ఫోన్లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడాతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరుకుటుంబాలకు తక్షణమే బియ్యం,నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు.భాదితులకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందివ్వాలని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నాడు.ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీహెచ్ఎస్ ఆర్నకొండ పాఠశాల వార్షికోత్సవము



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 18 (అక్షరం న్యూస్)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ యందు పాఠశాల వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంకి ముఖ్యఅతిథిగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వైద్యుల తుల రాజిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల దశలో విద్యార్థుల స్నేహము చిరస్మరణీయం జీవితాంతం గుర్తుంటుందని తెలిపారు. పదవ తరగతి మొదటి మెట్టుగా భావిస్తూ వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా కుటుంబము, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఇన్చార్జిని శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం అనకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు అనేక కాంపిటీషన్స్ లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనిపించినటువంటి విద్యార్థులకు మరియు ఆ స్థాయికి తీసుకొచ్చినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పనితీరు పట్ల హర్షం వెలిబుచ్చారు. ఇదే ఉత్సాహంలో పదవ తరగతిలో కూడా 100% ఫలితాలను మెరుగైనటువంటి మార్పులను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్, రాజమౌళి,హరిత, వెంకటేశ్వరరావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జడ్పీఎచ్ఎస్ బాలుర,బాలికల పాఠశాల విద్యార్థులకి పెన్నుల పంపిణీ



సైనకుడికి గన్-విద్యార్థికి పెన్ అనే నినాదం లో భాగంగా విద్యార్థులకు పెన్నుల పంపిణీ

చొప్పదండి /కరీంనగర్ ,మార్చి 18 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణానికి చెందిన తెలంగాణ శ్రీనివాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సంకల్పంతో (సైనికుడికి గన్ - విద్యార్థికి పెన్) అనే నినాదంతో సమాజ సేవలో భాగంగా జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల లోని బాలుర,బాలికలకు 100 మందికి ఒక్కొక్కరికి రెండు పెన్నుల చొప్పున 2 పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవులకొండ శ్రీనివాస్,మాదురి శ్రీనివాస్, నలుమాచు శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, పెంటి శ్రీనివాస్,చిర్ర శ్రీనివాస్,పొన్నం శ్రీనివాస్, కొత్తూరు శ్రీనివాస్,మాచర్ల శ్రీనివాస్, కనకం శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్,చిల్ల శ్రీనివాస్, బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు పనిముట్లు ఇతర సామాగ్రి పంపిణీ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18( అక్షరంన్యూస్)

ఇటీవల ముంపునకు గురైన బాధితుల కోసం నిర్మాణ సంస్థ వారు తమ జీవనాధారం కోల్పోయిన వారిని ఏకం చేసి ఆయా రంగాల్లో నష్టపోయిన వ్యాపారాల ద్వారా వారికి ఆసరాగా పనిముట్లను మరియు ఇతర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహమ్మద్ అష్రఫ్ నాలం సతీష్ నిర్మాన్ సంస్థ వారు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో వసూళ్లకు అంతం లేదు...





- బహిరంగంగానే వసూళ్లు..
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు..
- ఇకనైనా వాహన యజమానుల బాధలు తీరుస్తారా..
- అవినీతి నిరోధక శాఖ అధికారు లారా ఓసారి దృష్టి సారించండి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ /మార్చి 18 (అక్షరంన్యూస్)

రవాణా శాఖ కార్యాలయంలో అవినీతికి అంతులేకుండా పోయింది.ఇనుప చీపిరితో అందినంతవరకు ఊడ్చేస్తున్నారు చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులకు స్వేచ్ఛ స్వతంత్రాలు వచ్చాయని ఆరోపణలు వస్తున్నాయి.

ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా వాహనాలను పీల్చి పిప్పి చేస్తున్నారు.ఏ పనైనా నిమిషాల్లో చేపిస్తామంటూ ఏజెంట్లు వాహన యజమానులను దోచేస్తున్నారులి.

ఇతర రాష్ట్రాలలో అనుమతి లేని వాహనాలకు ఇక్కడ అనుమతులు లభిస్తున్నాయి.. ప్రభుత్వ నిబంధనలను




పక్కనపెట్టి పనులు చేస్తున్నారు. చాలాన్ కడితే కావలసిన పనులు కావడం లేదు, సంప్రదిస్తేనే పనులు జరుగుతున్నాయి. దళారి ఇన్వల్ వేస్తేనే అధికారులు ఫైల్ మూవ్ చేస్తారు లేదంటే, రేపు రా మారా అంటూ ఏదో వంకతో నెలల తరబడి తిప్పుతూనే ఉంటారు, లిఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి, అయోమయంలో వాహన యజమానులు, హెవీ వెహికల్స్ లో పరిమితికి మించి లోడు లోను నెల నెల మామూలు వసూలు చేస్తున్నారు, అనే ఆరోపణలు వస్తున్నాయి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహనానికి వంద రూపాయలు, లినాలుగు చక్రాల వాహనానికి రూ 500, హెవీ లైసెన్స్ వెయ్యి రూపాయలు, టాక్సీ ప్లేట్, ఆటో రిక్షా, ట్రాక్టర్ ఇంజన్, ట్రక్కు ఇలా ఒక్కొక్క దానికి ఒక్కొక్క ధర చెల్లించాల్సిందే, రైతులకు సంబంధించి పొలం కలిగిన ఉంటే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయాలి కానీ నిబంధనలు ఏవిపరవర్తించడం లేదు ఇస్తాను సారంగా వస్తుంది.

ప్రతి పనికి ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం చెల్లించాలి అనుమతి లేనివాళ్లు ఇక్కడ చెల్లిస్తే వెంటనే అనుమతి ఇస్తారు. రెండు అధికారాలు నిర్వహిస్తున్న ఓ అధికారి ఆదాయం చూస్తే మతిపోవాల్సిందే, అండ్ వెహికల్స్ కు అనుమతులు ఇస్తున్నారు, ముడుపులు చెల్లిస్తే ఏ పనైనా నిమిషాలలోనే, ఇది ఖమ్మం రవాణా శాఖ కార్యాలయం పరిస్థితి, ఇకనైనా అధికారులు, మంత్రులు స్పందించి అవినీతి అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మైనర్ బాలికను అపహరించి వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ముఠా అరెస్టు

వరంగల్ జిల్లా (క్రైమ్)కమిషరేట్/అక్షరం న్యూస్,

నగరంలోని ఓ మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన అనంతరం వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు. ఇందులో ఒక మైనర్ బాలికతో సహా ఒక మహిళ, నలుగురు వ్యక్తులను మిల్స్కాలనీ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు ఒక కిలో ఎనిమిది వందల గ్రాముల గంజాయితో పాటు ఒక కారు, 75వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లతో పాటు ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలను:1. ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామం, దామెర మండలం, వరంగల్ జిల్లా, 2. మైనర్ బాలిక, 3. వరంగల్ శంభుని పేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ ఆలియాస్ వదూద్ లను పోలీసులు అరెస్టు చేసారు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ 11వ తేదిన మైనర్ బాలిక కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి బాలికనకు పోలీసుల సంరక్షణలో తీసుకోని విచారించగా తనను కొంత మంది వ్యక్తులు అపహరించి, గంజాయి త్రాగించిన అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లుగా సదరు బాలిక పోలీసులకు వెల్లడించడంతో అప్రమత్తమైన పోలీసులు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సెంట్రల్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో వరంగల్ ఏసిపి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన నిందితులను



పట్టుకొని విచారించగా ఈ వ్యవహారంలో ప్రధాన నిందితురాల్కైన ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు మరణించడంతో మరో మైనర్ నిందితురాలికి తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించింది. ప్రధాన నిందితురాలు వ్యభిచార వృత్తి కొనసాగిస్తుండంతో తన వృత్తిలో అవసరమైన కొత్త మహిళలు లేదా బాలికలను తీసుకొచ్చి ఈ వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు వస్తాయని దానిలో నీకు కొంత డబ్బు ఇస్తానని మైనర్ నిందితురాలకి తెలపడంతో, దీనికి సిద్ధపడిన మైనర్ నిందితురాలు తన స్నేహితరాలితో పరిచయమయి బాధిత బాలికను లక్ష్యంగా చేసుకొని మైనర్ నిందితురాలు ఇన్స్టాగ్రాం ద్వారా బాధిత బాలికతో పరిచయం పెంచుకోవడమే కాకుండా బాలిక స్కూల్ వెళ్ళే సమయంలో నిందితురాలు బాధిత బాలికను కలవడంత పాటు కొన్ని మైనర్ నిందితురాలి ప్రియుడ్కెన నిందితుడు అబ్దుల్ అఫ్నాన్తో కలిసి బాలికను తీసుకవెళ్ళి మద్యం, గంజాయిని త్రాగటం అలవాటు చేసారు. నిందితురాలిపై మరింత నమ్మకం కలిగేందుకు బాలికకు షాపింగ్ మాల్స్కు తీసుకవెళ్ళి బట్టలను ఇప్పించడంతో వీరిపై నమ్మకం కలగడంతో సదరు బాధిత బాలిక వీరిని నమ్మి ఈ నెల 11వ తేదిన మైనర్ బాలికను నిందితురాలు తన ప్రియుడుతో మరో ఇద్దరు నిందితుల్కైన షేక్సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్లతో కలిసి కారులో బయలుదేరి గంజాయి విక్రయాలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒకడ్కెన షేక్సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటిలో బాధిత బాలికను తీసుకవెళ్ళి గంజాయి త్రాగించి షేక్ సైలాని బాబా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను నువ్వు రేపటి నుండి మేము చెప్పినట్లుగా వినాలి లేకుంటే నువ్వు గంజాయి త్రాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్ఫోన్లో చిత్రీకరించామని (వాస్తవంగా వీడియా తీయలేదు).ఈ వీడియోను బయట పెడతామని బెదిరించి సదరు మైనర్ బాలికను ములుగు క్రాస్ రోడ్డు వదిలి అక్కడి నుండి పారిపోయారని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ వెంకటరత్నం, ఎస్.ఐలు శ్రీకాంత్, సురేష్లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## అంతరాష్ట్ర దొంగ అరెస్టు..

- 90 చోరీ కేసుల్లో నిందితుడు తిరు వీదుల సురేందర్.35సం"
- సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిందితుడు ఆఫ్లైన్ గూగుల్ మ్యాప్ మార్కింగ్ ద్వారా చోరీలు...
- 2024 నవంబర్ 25న రాజమండ్రి జైలు నుండి బెయిల్ వచ్చిన.. మూడు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 43 దొంగతనాలు..
- 45 లక్షలు విలువ చేసే 461 గ్రాముల బంగారం, 424 వెండి ఆభరణాలు చోరీ...
- దొంగలిచ్చిన చోరీ సొత్తు శ్మశాన వాటికలో పాతిపెట్టిన నిందితుడు..
- ఇటీవల సత్తుపల్లి బస్టాండ్ లో కానిస్టేబుల్ నరేష్ పై కత్తి దాడి చేసి పారిపోయిన నిందితుడు..
- సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం వివరాలు వెల్లడించిన పోలీసు కమిషనర్ సునీల్ దత్...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)



కానిస్టేబుల్ పై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి పరారైన ఓ అంతర్రాష్ట్ర క్రిమినల్ ను పోలీసులు పట్టుకొని జైలుకు పంపారు.మూడు నెలలు వ్యవధిలో 43 నేరాలకు పాల్పడిన దొంగ ను పట్టుకుని పెద్ద మొత్తంలో నగదు,బంగారాన్ని రికవరీ చేశారు.

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ శివారులో ఈ నెల 10వ తేదీన నరేష్ అనే కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసి పారిపోయిన ఏపీకి చెందిన అంతర్రాష్ట్ర దొంగ తిరువిధుల సురేందర్ ను పోలీసులు పట్టుకున్నారు.

ఈ కేసుకు సంబంధించి నేడు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మీడియా సమావేశం నిర్వహించి పలు విషయాలను వెల్లడించారు.300 రూపాయల కోసం దొంగతనం మొదలుపెట్టిన సురేందర్ ప్రస్తుతం గజదొంగగా మారాడని గడిచిన మూడు నెలల వ్యాధిలో రెండు తెలుగు రాష్ట్రాలలో 43 నేరాలకు పాల్పడినట్లు తెలిపారు.ఓ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్ ఉన్న సురేందర్ ఈ ఏడాది జనవరి 25వ తేదీన బెయిల్ పై బయటకు వచ్చాడని ఆ తరువాత కూడా అనేక నేరాలకు పాల్పడ్డాడని తెలిపారు.చోరీలకు పాల్పడే సమయంలో టెక్నాలజీని సైతం సురేందర్ బాగా ఉపయోగిస్తాడని నేరం చేసిన అనంతరం దోచుకున్న నగదు,బంగారాన్ని దగ్గరలోని స్మశాన వాటికలో దాచి ఆ తరువాత వాటిని విక్రయించి సొమ్ము చేసుకుంటాడని వివరించారు.సురేందర్ వద్ద నుండి 461.8 గ్రాముల బంగారం, 429 గ్రాముల వెండి,3.37 లక్షల నగదు,రెండు బైక్ లు,ఒక మొబైల్ ఫోన్ ను మొత్తం 45 లక్షల రూపాయల విలువ గల ప్రాపర్టీని రికవరీ చేశామని పూర్తి విచారణ చేపట్టిన అనంతరం కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని పిడి ఆక్ట్ కూడా నమోదయ్యేలా చేస్తామని పేర్కొన్నారు. అంతరాష్ట్ర దొంగ సురేందర్ ను పట్టుకున్న సత్తుపల్లి పోలీస్ టీం ను సి పి సునీల్ దత్ అభినందించారు.



# రక్షిత మంచి నీటి బావిలో చనిపోయిన విష సర్పాలు

**కలుషితమైన నీటిని గ్రామస్తులకు పంపిణీ**

**గ్రామ ప్రజల ప్రాణాలకు ఏది రక్షణ...!**

కరీంనగర్/ చిగురుమామిడి /మార్చ్ 18 (అక్షరం న్యూస్) గ్రామ ప్రజలకు సురక్షితమైన మంచినీరు గ్రామపంచాయతీ భావి నుండి అందించాల్సిన అధికారులు, ఆ బావినీటిలో రెండు విష సర్పాలు పడి చనిపోయి గత మూడు నాలుగు రోజులు అవుతున్న పట్టించుకోని అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది. వివరాల్లోకి వెళితే.. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని సంగోజుపేట చెరువు కింద ఉన్న గ్రామపంచాయతీ సురక్షిత మంచినీటి బావిలో రెండు విషసర్పాలు పడి చనిపోయాయి. గత నాలుగైదు రోజులు క్రితం ఆ విష సర్పాలు చనిపోయినట్టు స్థానికులు తెలుపుతున్నారు.



కలుషితమైనటువంటి మురుగు వాసన వస్తున్నటువంటి, అట్టి నీటిని గ్రామంలోని ప్రజలకు ఇంటి నీటి సరఫరా ద్వారా సరఫరా పంపిణీ చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన ప్రధమ బాధ్యత ఉన్న ఎంపీఓ ఇక్కడి గ్రామ ప్రత్యేక అధికార అవడం మరో విశేషం. ఇలాంటివి పట్టించుకోకుండా, కలుషితమైనటువంటి నీటిని సరఫరా చేస్తు, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని రోగాల బారిన పడేటట్లు అధికారులు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి,కి గ్రామ ప్రజల ప్రాణాలంటే, పట్టింపు లేదా...! వారి విధులు పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో ఇట్టే తెలుస్తుంది. ఇప్పటికైనా మండల అధికారులు తక్షణమే బావి లో నుండి విష సర్పాలు తీయించి, క్లోరినేషన్ చేయాలని పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి..

- **అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
- **ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18( అక్షరంన్యూస్) జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ పేపర్లు ఎన్నికల వ్యవస్థకు కీలకమని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటి కప్పుడు సమీక్ష చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఫారం 6 క్రింద 4 వేల 734 దరఖాస్తులు రాగా, 3 వేల 267 నూతన ఓటర్లను నమోదు చేశామని, 943 దరఖాస్తులు తిరస్కరించామని, 550 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 క్రింద 3 వేల 352 దరఖాస్తులు రాగా, 2450 పరిష్కరించామని, 411 దరఖాస్తులు తిరస్కరించామని, 491 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 క్రింద 11 వేల 820 దరఖాస్తులు రాగా, 9వేల 573 పరిష్కరించామని, 1320 దరఖాస్తులు తిరస్కరించామని, 927 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

జిల్లాలో ఉన్న 1459 పోలింగ్ కేంద్రాలకు గాను ఈవిఎం గోడౌన్ లో 5 వేల 824 బ్యాలెట్ యూనిట్లు, 2 వేల 202 కంట్రోల్ యూనిట్ లు, 2 వేల 218 వివి ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వ్యయ వివరాలు నమోదు చేయలేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు, ఫిర్యాదులు, సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు.

ఈ సమావేశంలో బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి సి.హెచ్. నాగేశ్వర్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యా సాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఎన్. నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగా బోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి పి.టి.ఆర్. కృష్ణ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడియంను విమర్శించే నైతిక హక్కు రాజయ్యకు లేదు

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 18: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా కడియం శ్రీహరి అంకిత భావంతో కృషి చేస్తున్నారని, నియోజకవర్గం చరిత్రలోనే ఏకకాలంలో రూ.800 కోట్ల

లకు సీఎం చేతుల మీదుగా పర్చవల్గా శంకుస్థాపన చేయించి, మరో రూ.200 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సమర్పించిన చరిత్ర ఇప్పటి వరకు నియోజకవర్గంలో లేదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తో కలిసి మ%శీ%గళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్దే ధ్యేయంగా అంకిత భావంతో కృషి చేస్తున్న కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. హన్మకొండలో అనేక భూకబ్జాలకు పాల్పడిన వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ పదవులను, పనులను, పథకాలను అమ్ముకుని నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిన తాటికొండ రాజయ్యకు గాని, నీతి, నిజాయితీగా నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్న కడియం శ్రీహరిని విమర్శించే స్థాయి, అర్హత. హక్కు లేదని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్ లో ఉప ఎన్నిక వస్తుందనే భయంతో కడియం సీఎం సభ ఏర్పాటు చేశారని కొందరు అర్ధరహితమైన ఆరోపణలు చేయడం వారి దివాళకోరుతనానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దేవన్నపేటలోని దేవాదుల పంప్ హౌజ్ వద్ద మంత్రులు ఉత్తమకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కడియం శ్రీహరి మంగళవారం మూడవ పంప్ ప్రారంభించి ధర్మసాగర్, స్టేషన్ ఘనపూర్ , అశ్వరావుపల్లి, బొమ్మకూరు రిజర్వాయర్లను గోదావరి జలాలతో నింపి పంట పొలాలకు సాగు నీరు అందిం చడానికి చర్యలు చేపడుతున్న కడియంను విమర్శిస్తే ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని అన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, ఎండి. బాషుమియా, తోటకూరి రమేష్, బంద కుమార్, గొట్టం భాస్కర్ రెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్, గంగిడి నర్సింహా రెడ్డి, అంజిరెడ్డి, ఎం.వెంకట రెడ్డి, కడారి రవి, గోపాల్, లోనే రవిందర్, బిర్రు మధు. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ద్వారా కంటి పరీక్షలు...

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)

జిల్లా లో ప్రభుత్వ స్కూల్, హాస్టల్ నందుగల (3,557) విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. అట్టి విద్యార్థులలో (3,079)మంది విద్యార్థులకు కళ్ల జోళ్ళు అవసరం అని వాటిని హైదరాబాద్ నుండి తెప్పించటం జరుగుతుందని తెలియజేశారు. మొదటి దఫ్ఫాగా వచ్చిన (984)కళ్ల జోళ్లను ఆయా స్కూల్స్, హాస్టల్స్ కి పంపటం జరిగిందని, అట్టి వాటిని స్థానిక స్కూల్స్, హాస్టల్స్ టీచర్స్ విద్యార్థులకు డిస్ట్రిబ్యూషన్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి కోరారు. రెండవ దఫ్ఫా వచ్చిన వాటిని కూడా త్వరలో పంపుతామని ఆమె తెలిపారు.

# బీజేపీ పెద్దలను కలిసిన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను..బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నెల్లూరి కోటేశ్వరరావు నియమితులైన అనంతరం, ఆయన పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, పార్టీ పెద్దల ఆశీర్వాదాన్ని తీసుకుని, ఖమ్మం జిల్లాలో బీజేపీ బలోపేతానికి సంబంధించిన కీలక సూచనలు, మార్గదర్శకాలను స్వీకరించారు .కోటేశ్వరరావు ముందుగా ప్రముఖ జాతీయ నేత, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో-ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డిని కలిసి, ఆయన అనుభవాలను తెలుసుకున్నారు. అలాగే, పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కలిసిన ఆయన, ఖమ్మం జిల్లాలో బీజేపీ మరింత బలపడేలా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందుకున్నారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, “బీజేపీ సిద్ధాంతాలను, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సంకల్పబద్ధంగా ముందుకు సాగుతాను. రాష్ట్ర, జాతీయ నేతల ఆశీర్వాదంతో, పార్టీ కార్యకర్తల అండతో ఖమ్మం జిల్లాలో బీజేపీని మరింత బలపరుస్తాం” అని అన్నారు.పార్టీ నాయకులతో చర్చించిన అనంతరం, జిల్లా స్థాయిలో పార్టీ కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై ఆలోచనలు ప్రారంభించారు. త్వరలోనే భారీ స్థాయిలో

పార్టీ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించి, బీజేపీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణను ప్రకటించనున్నట్టు తెలిపారు..

# సత్తుపల్లి విజయోత్సవ ర్యాలీలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 18 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి లో విజయోత్సవ ర్యాలీలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో 42% బిసి రిజర్వేషన్ బిల్ ను ప్రవేశపెట్టినందుకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిఎస్ సి, ఎస్ టి, బిసి, మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా 6 వేలు కోట్ల రూపాయలు నిధులు సహాయం ని “ రాజీవ్ యువ వికాసం “ ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాలు మేరకు మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బాణా సంచా కాలుస్తూ, స్వీట్స్ పంచిపెడుతూ సంబరాలు నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు..ఆనాడు భారత్ జోడో యాత్ర లోబిసి రిజర్వేషన్ 42% ఇస్తాను అని జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మాట నిలబెట్టుకొన్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు...సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ లు ప్రవేశ పెట్టటం మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఉప ముఖ్య మంత్రి భట్టి కి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి కి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా సుధాకర్ , రాయల రాము, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, తల్లాడ యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా మహేష్, బుచ్చిబాబు, గుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 18 (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణ చెందిన ఈలప్రోలు రాంబాబు సత్యవతి కుమారుడు శ్రీకాంత్ వెడ్స్ మల్లిక రిసెప్షన్ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, రాయల రాము, యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, కాపా మహేష్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, జమాల్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 18: ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘ నంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారత రవీందర్ అధ్యక్షత వహించగా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అత్యుత్తమ స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య లభిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రముఖ వైద్యుడు రమేష్ బాబు సత్యసాయి సేవ సమితి సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనాలు, నాటికలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డిఈవో మంగు జీవన్, కేశిపెద్ది నర్సింహారాజు, మాజీ సర్పంచ్లు ముప్పిడి శ్రీధర్, అంజి రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యకురాలు బూరుగు లావణ్య, పెండ్లిమ ల్లారెడ్డి, యాదవ రెడ్డి, సరాబు శ్రీనివాసులు, పంచాకరీ, శ్రీనివాస రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న, ప్రవీణ్ కుమార్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులు అమలు..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు,
- 15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను నిర్మించాలి.
- గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు..
- ఉపాధి హామీ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)

రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన పనుల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో ట్రెంచ్, ఫీల్డ్ చానల్స్, చెరువు కాల్వల పూడిక తీత, మొదలగు పనులను రాబోయే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉపాధి హామీ క్రింద చేపట్టాలని, వీటి ద్వారా మన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. అటవీ భూములకు బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దొరకడంతో పాటు  అటవీ భూముల సంరక్షణ, వివాదాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందని, అటవీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ట్రెంచింగ్ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు.అటవీ ప్రాంతంలో వాటర్ అబ్జర్వింగ్ మొక్కల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ క్రింద కొత్త పంట కాలువలు, ఫామ్ పాండ్ల ను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసి 24 గంటలలో పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం, వైరా, ఏన్కూర్, సింగరేణి మండలాలలో 15 చొప్పున రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదించి ఆసక్తి గల వారి పొలాల్లో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, మండలానికి కనీసం 5 ఫామ్ పాండ్లు ఏర్పాటు కావాలని అన్నారు.

జిల్లాలో హార్టికల్చర్ క్రింద పంటలను పెంచేందుకు కూడా ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రింద ట్రెంచింగ్ ఏర్పాటు మంజూరు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.  నీటిపారుదల శాఖ క్రింద ఫీల్డ్ చానల్స్, నీటి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు.ప్రతి మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 20 స్థలాలు, హార్టికల్చర్ పరిధిలో 20 స్థలాలు , వ్యవసాయ శాఖ తరపున రెయిన్ హార్వెస్టింగ్ పిట్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మనం నేడు చేపట్టే కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.

జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీలలో అవసరమైన సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణ పనులను గుర్తించాలని, వీటిని వెంటనే మంజూరు చేసి మూడు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కనీసం 40 గ్రామాలలో ఈ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలంలో అత్యధికంగా డెంగ్యూ కేసులు గతంలో నమోదయ్యాయని, రాబోయే కాలంలో ఇవి పునరావృతం కాకుండా ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, డిఎల్పిఓ రాంబాబు,  ఎంపీడీఓ లు, అటవీ, ఉద్యానవన శాఖ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి ట్రస్ట్ వారిచే పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 18 (అక్షరంన్యూస్)

గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరం లో21వ తారీకు నుంచి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు  హాజరయ్య విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు మరియు పాఠశాలఉపాధ్యాయినీఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలలో 10వ తరగతి చదివేవిద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ  పాల్గొన్నారు .సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు  చావా శ్రీనివాసరావు  అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాఠశాల  ఏ.ఏ.పి.సి. చైర్మన్ కృష్ణవేణి గారు హాజరయ్యారు. సందర్భంగా ఉపాధ్యాయినీ  ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వారు జీవితంలో స్థిరపడటానికి అవసరమయ్యేటువంటి కోర్సులు తీసుకొని గ చక్కగా చదివి మంచి ఉద్యోగాలు లేక మంచి వ్యాపార రంగాల్లో స్థిరపడాలని చెప్పి వారికి వారి తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అదే విధంగా మంగళవారం సత్యసాయిబాబా సేవా ట్రస్ట్ వారు కూడా  విద్యార్థుల పరీక్షలకు అవసరమయ్యే పరీక్ష సామాగ్రిని అందజేశారు.

# అభినయకు కాబోయే భర్త విశాల్ కాదు..కార్తీక్






తమిళనాడుకు చెందిన అభినయ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. అభినయ మొదటి తెలుగు సినిమా 2009లో వచ్చిన “నాడోడిగల్” మలయాళ సినిమాకు రీమేక్ అయిన “శంభో శివ శంభో”. రవితేజ హీరోగా వచ్చిన శంభో శివ శంభో సినిమాలో అవకాశం దక్కించుకొని చాలా ఫేమస్ అయింది. అలానే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో మహేష్ బాబు, వెంకటేష్ ల సోదరిగా కూడా నటించి ప్రశంసలు అందుకుంది. ఆమె నటనతో ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారు. కింగ్, దమ్ము, ధ్రువ, సీతా రామం, గామీ తదితర తెలుగు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అభినయ .. మార్క్ ఆంటోనీ వంటి డబ్బింగ్ సినిమాలతోనూ తెలుగు ఆడియెన్స్ ని మెప్పించింది. అయితే కొద్ది రోజుల క్రితం అభినయ నిశ్చితార్థం చేసుకుంది. ఉంగరాలు మార్చుకొని, గుడిగంటలు కొడుతున్న ఫొటోని పంచుకుంది. దీంతో అభినయ పెళ్లి చేసుకోబోయే వ్యక్తి ఎవరు, ఆయన బ్యాక్‌గ్రౌండ్ ఏంటి అనే విషయాల గురించి ఆరాలు తీసారు. కొందరైతే విశాల్‌తో ఈ అమ్మడి వివాహం జరగబోతుందంటూ ప్రచారాలు చేశారు. కాని అభినయ కు కాబోయే భర్త పేరు కార్తీక్. కొద్ది రోజుల క్రితం ఇతని పుట్టిన రోజు సందర్భంగా ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను షేర్ చేసి అందరిలో ఉన్న అనేక అనుమానాలని పటాపంచలు చేసింది.కార్తీక్.. హైదరాబాద్‌కి చెందిన వ్యక్తి కాగా, ప్రముఖ బిజినెస్ మ్యాన్ అని తెలుస్తోంది. హైదరాబాద్‌లోనే అతను పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక అభినయతో అతనికి 15 సంవత్సరాల నుంచే పరిచయముందని, ఇద్దరూ ప్రేమలో కూడా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారట. మరి పెళ్లి తేది ఎప్పుడు ప్రకటిస్తుందో చూడాలి. ఏది ఏమైన అభినయ పెళ్లి పీటలు ఎక్కుతున్ననేపథ్యంలో ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ఎంఎస్ ధోనితో యానిమల్ సినిమా తీసిన సందీప్‌రెడ్డి.?

ఇండియన్ స్టార్ క్రికెటర్ ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో నటించాడు. ధోని ఏంటి యానిమల్ సినిమా ఏంటి అనుకుంటున్నారా విషయం ఉందండి. ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ఈమోటోరాడ్. తన కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనిని నియమించుకున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ధోనీతో కలిసి ఒక యాడ్‌ను విడుదల చేసింది ఈ కంపెనీ. ఇందులో యానిమల్ సినిమాలో ఎంఎస్ ధోని నటిస్తే ఎలా ఉంటుందో అచ్చుగుద్దినట్లు ఫన్నీగా దింపారు దర్శకుడు సందీప్ రెడ్డి. ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో రణ్‌విజయ్ సింగ్(యానిమల్ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ పాత్ర పేరు)లా కనిపించడం.. ఇంటర్వెల్‌కి ముందు బ్లూ కోట్ లో బ్లాక్ కలర్ కార్ నుంచి దిగే సీన్, సినిమా ప్రారంభంలో హీరోయిన్ ఇంటికి హీరో వెళ్లే సీన్, క్లైమాక్స్ లో సైగ చేసి చూపించే సీన్. ఇలా రణ్‌బీర్ చేసే ప్రతి సీన్‌ని ధోనితో చేయించాడు సందీప్. ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ స్పూఫ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?





దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.

# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?



పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్



చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు.

అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.



# క్రీడోదయం

# ఐపీఎల్ మ్యాచ్ వీక్షకులకు బంపర్ బొనాంజా

## వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా


### చెన్నై మెట్రో శాఖ కీలక నిర్ణయం



క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తమిళనాడు తరఫున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్ సీజన్‌లో ప్రయాణికులందరికీ చెన్నైలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ మెట్రో సంస్థ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి వీక్షకుడికి చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఐపీఎల్‌లో జరిగే ప్రతి మ్యాచ్ కు వెళ్లే ప్రేక్షకుడికి ఉచిత ప్రయాణం అందించనున్నట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెట్రో స్టేషన్ నుంచి గవర్నర్‌మెంట్ ఎస్టేట్ వరకూ రాను పోను మెట్రో రైలు సేవలు క్రికెట్ వీక్షకులు ఉచితంగా వినియోగించుకోవచ్చు. ఉచిత ప్రయాణ సదుపాయానికి సంబంధించిన కొన్ని నిబంధనలు విడుదల చేసింది. మ్యాచ్‌లు ఉన్న రోజులు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. మెట్రో రైలు సేవలు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. మ్యాచ్ జరిగిన రోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ మెట్రో సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి మెట్రో రైలు సేవల వేళలను చెన్నై మెట్రో సంస్థ ప్రకటించనుంది.




# రోహిత్ శర్మకు నీతా అంబానీ లగ్జరీ కారు గిఫ్ట్!





నీతా అంబానీ.. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. అలానే ఓవైపు రిలయన్స్ ఫౌండేషన్ బాధ్యతలు చూసుకుంటూనే.. మరోవైపు ఫ్రాంఛైజీ క్రికెట్ వ్యవహారాలూ చూసుకుంటుంటారు. అలానే పలు సందర్భాల్లో టీమిండియా అపురూప విజయాలను సాధించినప్పుడు, ఆటగాళ్లను అభినందించడంతో పాటు వారికి సత్కారాలు కూడా చేస్తుంటారు. అయితే తాజాగా ఆమె.. భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంతో కెప్టెన్ రోహిత్ శర్మకు అత్యంత ఖరీదైన బుగాటీ కారును బహుమతిగా ఇచ్చినట్లు నెట్టింట్లో ఫొటోలు వైరల్ గా మారాయి.నీతా అంబానీ.. రోహిత్ కు కారు గిఫ్ట్ గా ఇచ్చినట్లు ఫొటోలు చక్కర్లు కొట్టడంతో, క్రికెట్ అభిమానులు ఆ ఫోటోలను మరింత షేర్ చేశారు. కానీ వాస్తవంగా ఆ వార్తలో నిజం లేదని తెలిసింది. ఆ ఫొటోలు పూర్తిగా ఏఐ సాయంతో రూపొందించినవని అని స్పష్టంగా తెలుస్తోంది. ఆ ఫొటోల్లో ఉన్న ముఖాలను చూస్తే అవి ఫేక్ అని అర్థమైపోతుంది. పైగా నీతా అంబానీ ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చినట్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ వార్తలు రాలేదు. రిలయన్స్ నుంచి కూడా ఎటువంటి అధికార ప్రకటన రాలేదు. కాగా, ఈ మధ్య కాలంలో ఏఐ జనరేటెడ్ టూల్స్ ఫ్రీగా భారీగా అందుబాటులోకి రావడంతో.. ఇలాంటి మాయ ఫొటోలు ఎక్కువగా నెట్టింట్లో దర్శనమిస్తున్నాయి. ఇకపోతే.. నీతా అంబానీ యజమానిగా వ్యవహరిస్తోన్న ఐపీఎల్ ముంబయి ఇండియన్స్ టీమ్ కు రోహిత్ శర్మ కెప్టెన్ గా కొంతకాలం ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మాత్రం ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ముంబయి ఇండియన్స్ లవర్స్ ఫేస్‌బుక్ పేజీ నుంచి ఈ ఖరీదైన కారు గిఫ్ట్‌కు సంబంధించిన ఫొటోలు బయటకొచ్చాయి.

# ధోనీ చాలా ఫిట్‌గా కనిపిస్తున్నాడు

**బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు**

**ధోని కంటే గొప్పోడిని నేను చూడలేదు**

**ధోనీపై హర్భజన్ ప్రశంసల వర్షం**




టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్?బై చెప్పినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. 43 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫిట్?నెస్?తో ఐపీఎల్?లో ఫ్యాన్స్?ను అలరిస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్ కోసం మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్?గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే ఇటీవలే టీమ్?ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఈ క్రమంలో ధోనీతో జరిగిన సంభాషణ గురించి భజ్జీ తెలిపాడు. తాను ఇటీవలే ధోనీని ఓ ఫ్రెండ్ కుమార్తె వివాహ వేడుకలో కలిశానని హర్భజన్ సింగ్ వెల్లడించాడు. అప్పుడు ధోనీ చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడని చెప్పాడు. "ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా' అని అన్నాను. 'అవును ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆటను కొనసాగించాలనుకుంటున్నా" అని ధోనీ బదులిచ్చినట్లు హర్భజన్ సింగ్? చెప్పాడు.ఏడాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టమేనని భజ్జీ వ్యాఖ్యానించాడు. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడని కొనియాడాడు. ధోనీ ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడని, నామమాత్రంగా జట్టులో కొనసాగడం లేదన్నాడు. తన బ్యాటింగ్‌తో ధోనీ బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడని పేర్కొన్నాడు. "ఒకట్రెండు నెలలుగా ధోనీ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో సిక్సర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇంత వయసులో కూడా గ్రౌండ్‌కి మొదటగా వచ్చి అందరికంటే ఆఖరిగా వెళ్లే వ్యక్తి ప్లేయర్ దోనీనే. అదే ధోనీకి, ఇతర క్రికెటర్లకు ఉన్న తేడా. వికెట్ కీపింగ్‌లోనూ ధోనీని మించినవారిని నేను చూడలేదు. " అని ధోనీపై హర్భజన్ ప్రశంసలు కురిపించాడు.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ ను ముమ్మరంగా చేశాయి. ఈ సీజన్‌లో సీఎస్కే తన తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తో తరపడనుంది. మార్చి 23న చెపాక్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# నిత్యం సేవ చేయడమే మా లక్ష్యం

### – తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య

### – తండ్రి అత్తమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 18 అక్షరం న్యూస్:**
పేద ప్రజలకు నిత్యం సేవా చేయడమే మా లక్ష్యం అని ముత్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. మంగళవారం రామగిరి మండలం ముత్యాల గ్రామంలో గోదావరిఖని మంథని ప్రధాన రహదారిపై లావణ్య నాగరాజు తండ్రి కన్నం బొందయ్య అత్తమ్మ రామగిరి నంబమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్నా లేకున్నా ఎల్లవేళలా ప్రజలకు సేవ చేయడమే మా కర్తవ్యం అని వేసవిని దృష్టిలో పెట్టుకొని బాటసారిలకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని లావణ్య తెలిపారు. తాము పదవిలో ఉన్న లేకున్నా ప్రజాసేవ చేయడమే తమ మొదటి కర్తవ్యం అని అన్నారు.. త్రాగునీరు అందించడం గొప్పదానమని దాహార్తి తీర్చడం మహా పుణ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోండి

### – పదవతరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు పంపిణీ

### – 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 5వేలు నగదు బహుమతి

### – మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 18 అక్షరం న్యూస్:**
పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. రామిని రమేష్ స్మారకార్థం ఆయన సోదరుడు రామిని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నాగేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, ఏరేజర్, రబ్బర్, స్కేల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... చదువుకు మార్కులే కొలమానం కాకూడదు కానీ పోటీ ప్రపంచంలో ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మార్కులు సాధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలలో చదువుతున్న 24 మంది విద్యార్థులకు 24 మంది 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. 10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 5 వేలు నగదు బహుమతి అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షులు గద్దల శంకర్, కాపురవేన భాస్కర్, నాయకులు చెల్కల జవహర్, మేడగొని రాజన్న, వేగోలపు శ్రీనివాస్ కొండవేన ప్రభాకర్, మట్ట రాజు, కాట అనిల్, కొండవేన సుధాకర్, మట్ట ఓదెలు, పంకు, బాలయ్య, మల్యాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత పోరాట ఫలితం - 42% బీసీ రిజర్వేషన్ సాధన


### రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 42% బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడాన్నిహర్షం వ్యక్తం చేసిన యునైటెడ్ పూలే ట్రస్ట్ కన్వీనర్ కుమ్మరి శ్రీనివాస్



**వికారాబాద్, మార్చి 18,అక్షరం న్యూస్:**
రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడానికి ప్రధాన కారణం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అహర్నిశ కృషి అని యుటిఎఫ్ కన్వీనర్ కుమ్మరి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు, సభలు, సదస్సులు, చర్చలు, ధర్నాలు నిర్వహించడం ద్వారా బీసీ హక్కుల సాధనకు కవితక్కనిరంతరం శ్రమించారని గుర్తుచేశారు.తెలంగాణ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించడం బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేందుకు ఇది ఒక గొప్ప ముందడుగు అని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ చారిత్రక నిర్ణయానికి కృషి చేసిన కవితక్క కు వికారాబాద్ జిల్లా బీసీ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు పంపిణీ

**పెద్దపల్లి ఆ రూరల్ మార్చి 18 అక్షరం న్యూస్బీ**
పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెగడ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు పరీక్ష, పరీక్ష ప్యాడ్ మరియు పెన్నులు అందించారు..ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పిఆర్ ఫౌండేషన్ వాళ్ళు ముందుకు వచ్చి పెన్నులు, పరీక్ష ప్యాడ్ అందించడం చాలా సంతోషకరంగా ఉందని. ఈ సంవత్సరం పదిమంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు హాజరు కాబోతున్నారని. సంవత్సరం ప్రారంభం నుంచి వెల్లి పిల్లలకు ప్రతినెల యూనిట్ టెస్ట్ వాళ్ళు చదివే విధానమే ప్రత్యేక శ్రద్ధ చూపించామని. పరీక్షలు దగ్గర పడుతున్న గత తొమ్మిది నెలల నుంచి




సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకొని స్టడీ ఎవ్వరు కూడా నిర్వహించామని ఈ సంవత్సరం ఇద్దరి నుంచి ముగ్గురు విద్యార్థుల వరకు 10/10 వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పి. ర్ ఫౌండేషన్ వారికి మా పాఠశాల మరియు విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. పి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెగడ రమేష్ యాదవ్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడమేమో ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని. మంచిగా చదువుకొని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎల్లవేళల మేము మా ఫౌండేషన్ అండగా ఉంటుందని. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పి ర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ యాదవ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుదర్శన్, సలేంద్ర రవి, బడిపాలి స్వమి, మెత్తపెల్లి రాజేశం పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలపై డిఎం అండ్ హెచ్ ఓ సీరియస్

### ... ధర్మారంలోని సూర్య ప్రైవేట్ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు

### .... స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ రద్దు .... మిషన్ లను సీజ్ చేసిన అధికారులు

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 18 అక్షరం న్యూస్**
గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి సీరియస్ గా తీసుకున్నారు. మంగళవారం రాత్రి నిబంధనలకు విరుద్ధంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం లోని సూర్య ఆదిత్య నర్సింగ్ హెూమ్ నందు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లు చేయుచున్నారు అనే సమాచారం మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి . అన్నా ప్రసన్న కుమారి గారు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ నర్సింగ్ హెూమ్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ ( గర్భస్థ శిశువు లింగ ఎంపిక నిషేధిత చట్టం) నిబంధనలు సరిగా పాటించని కారణంగా ఆసుపత్రి మరియు స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ లను సస్పెండ్ చేసి, స్కానింగ్ మిషన్ మరియు ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి గారు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ నర్సింగ్ హెూమ్ ను తనిఖీ చేయడం జరిగినది. ఈ నర్సింగ్ హెూమ్ కు 9 బెడ్స్ తో నడుపుటకు అనుమతి ఉండగా 25 కంటే ఎక్కువ బెడ్స్ తో నడుపుచున్నారు. ఈ ఆస్పత్రిలో పునర్నిర్మాణ పనులు అనగా సివిల్ వర్క్స్ నడుచుచుండగా అదే అపరిశుభ్రమైన వాతావరణం లో ఉన్న ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుంది. కనీస పేషెంట్ భద్రత కూడా తీసుకోవడం లేదు. సరిగా



బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ చేయడం లేదు మరియు చట్ట ప్రకారం రెండు సంవత్సరముల వరకు గర్భిణీలకు స్కానింగ్ చేసిన వివరాలను జాగ్రత్త పరచవలసి ఉండగా అలా చేయడం లేదు. డా. లావణ్య, గైనకాలాజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేసే అర్హత ఉండగా వారితో పాటు అర్హత లేకున్నా డా శ్రీనివాస్ , ఎం. బి. బి. ఎస్. కూడా స్కానింగ్ చేస్తున్నాడు. డా. లావణ్య వైద్య మరియు ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగి. వీరికి ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేయుటకు అర్హత లేదు. స్కానింగ్ రికార్డులకు, ఫామ్ %-% ఎఫ్ లకు మరియు ఒ.పి. రిజిష్టర్ లో ఉన్న వివరాలకు పొంతన కలవడం లేదు. ఇలాంటివి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లను నిర్వహించుచున్నారు అనుటకు అస్కారం కలుగుచున్నవి. అనుమతి లేని డాక్టర్ లు కన్సల్టెంట్ గా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు.

ఈ ఆసుపత్రి గతంలో నోటీసు ఇచ్చినను, సరి చేసుకోకుండా అలానే కొనసాగుచున్నది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నడుపు తున్నందున ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ నర్సింగ్ హెూమ్ రిజిస్ట్రేషన్ ను సస్పెండ్ చేసి, సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక పోలీస్ లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ శోభయాత్ర కరపత్రం విడుదల చేసిన విశ్వహిందూ పరిషత్



**పెద్దపల్లి టౌన్ మార్చి 18 అక్షరం న్యూస్**
ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈశోభాయాత్రకు సంబంధించి గోడప్రతులను కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈకార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్ నగర కన్వీనర్ బొలవెన మణిదీప్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు వీర హనుమాన్ విజయాత్ర హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో పెద్దపల్లి నగరం మరియు పరిసర ప్రాంత గ్రామాల హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని హిందూ సంఘటన చేయడమే మన లక్ష్యం అని హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని హిందూ యువత ధర్మం పట్ల పనిచేయాలని ఆదర్శమూర్తి అయిన హనుమంతుడి శోభ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బజరంగ్ దళ్ ప్రతినిధులు మాట్లాడుతూ బజరంగదళ్ దేశవ్యాప్తంగా హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని హనుమాన్ శోభయాత్ర కార్యక్రమం నిర్వహిస్తుందని హిందూ ధర్మ రక్షణలో హనుమంతుని శక్తితో బజరంగి అనే పేరుతో దేశంలో బజరంగ్దళ్ సంస్థ నడుస్తుందని పెద్దపల్లి పట్టణాన్ని ఏప్రిల్ 1వ తేదీన కాషాయ జెండాలతో కాషాయ తోరణాలతో హిందూ సమాజం శోభయాత్రలో పాల్గొని విజయవంతం చేసి హనుమంతునిపై భక్తితో అందరం కలవాలని ఆహ్వానిస్తున్నామని అన్నారు అయ్యప్ప దేవాలయం నుండి నగరంలోని పురవీధుల గుండా కంచరబావి హనుమాన్ దేవాలయం వరకు శోభయాత్ర ఉంటుందని తెలిపారు ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్ బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్ వేల్పుల రమేష్ రవీందర్ పెరిక శ్రీను పొలం మహేష్ రైతు రాకేష్ గాండ్ల అభిరామ్ గుమ్మడి వంశీ అఖిల్ గుమ్మడి సిద్దు సాయి తదితర బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పైలెట్ గ్రామం గా కొలనూర్ రెవెన్యూ గ్రామం ఎంపిక -ఏవో భాస్కర్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 18 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని కొలనూరు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు ఈ సందర్భంగా ఓదెల వ్యవసాయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు రైతు గుర్తింపు కార్డులు ఇస్తుందని రాష్ట్రంలో మొదటి విడతగా కేవలం 5 గ్రామాల్లో ప్రారంభం చేయబోతున్నారని ఈ తరుణంలో



పైలట్ ప్రాజెక్ట్ కింద సెలెక్ట్ అయిన కొలనూర్ రెవెన్యూ గ్రామంగా ఎంపిక చేశారని అన్నారు కేంద్ర ప్రభుత్వం అమలు పరిచే ఏ పథకానికి అయినా ఈ రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి అన్నారుయుద్ధ ప్రాతిపాదికన రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అదేవిధంగాకేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 11 రాష్ట్రాల్లో రైతు గుర్తింపు కార్డులను అమలుచేసింది అని అన్నారు అదేవిధంగా ప్రతి రైతు అధార్ కార్డ్ మరియు భూమి పట్టా పుస్తకం తీసుకుని రైతు వేదిక,కొలనూర్ కు రావాలనిమీ వెంట తప్పకుండా మీ ఫోన్ ఖచ్చితంగా వెంట తీసుకోని రాగలరు ఎందుకంటే మీ.. ఫోన్ కు ఓటిపి వస్తుంది ఈ విషయం పైన 19-03-2025 బుధవారము ఉదయం 9.0 గం.లకు కొలనూర్ రైతు వేదికలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని కావున . రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరు హాజరు-ాగలరని ఏవో భాస్కర్ తెలియజేశారు ఈ సమావేశానికి వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ నుండి అధికారులు రావడం జరుగుతుందిరైతు రిజిస్ట్రేషన్ అనేది 20-03-2025 గురువారం నుండి ప్రారంభం అవుతుంది భూమి ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి తెలిపారు

## అనారోగ్యం తో మహిళ మృతి

**మహబూబాబాద్ జిల్లా/కొత్త గూడ/ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని పోగుళ్లపల్లి గ్రామానికి చెందిన నోముల ఉప్పలమ్మ వయస్సు 80 అనారోగ్యం తో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 8-30 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి



# ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత

### .... ప్రజా సమస్యలు గాలికి వదిలి... నియంత పాలన
### -గోదావరి పక్కనే ఉన్న రైతులకు సాగునీటి కష్టాలు
### -మాజీ ఎమ్మెల్యే కోరుకంటి, పట్టణాధ్యక్షుడు రాజ్ కుమార్..



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి18 అక్షరం న్యూస్**

రాష్ట్రంలో ప్రజలను దోచే పరిపాలన కొనసాగుతోందని, గోదావరి గోస మహాపాదయాత్రతో పాలక కాంగ్రెసు ప్రభుత్వంలో వణుకు ప్రారంభమయ్యిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మహా పాదయాత్ర రెండవరోజు సందర్భంగా మంగళవారం బందంపల్లి స్వరూప గార్డెను నుండి కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉత్తర తెలంగాణ సాగునీటి వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి రైతులను అరిగోస పెడుతోందని ఆరోపించారు. మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందని చందర్ అతెలిపారు. ఎండిపోయి నెర్రెలువారిన గోదావరి నదితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి రైతుల కన్నీళ్లను తుడిచారని గుర్తు చేశారు.అయితే కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై అపవాదులు వేస్తూ, ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలని చూసే ప్రయత్నాలు వికటించాయని మండిపడ్డారు. కాళేశ్వరమంటే మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌజులు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1,530 కిలోమీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెంట్స్, 141 టీఎంసీల కెపాసిటీ గల 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని చందర్ వివరించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతులు పంట పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**పాలన చేతకాని కాంగ్రెస్ సీఎం..**

ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి పాలన చేతకాక తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని చందర్ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని, ప్రజల చేతిలో కాంగ్రెస్ ఓటమి ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు, ఎడారిగా మారిన విధానాన్ని ప్రజలకు వివరించే విధంగా 180 కిలోమీటర్ల యాత్ర సాగుతుందన్నారు. గోదావరి నుండి ఎర్రబెల్లి వరకు ఈనెల 22వరకు కొనసాగే పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు గంట రాములు, రఘువీర్ సింగ్, బొడ్డు రవీందర్, పెంట రాజేష్, దాసరి ఉష, బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్, ఫహీమ్, వాహిద్, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు, లవన్ కుమార్, తీగల సదయ్య, పాక్స్ డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్, మేకల కుమార్ యాదవ్, సలేంద్ర శ్రీనివాస్, రమేష్ లు నాయకులు బొంకూరి మధు, మహబూబ్, గుర్రం అనిల్ కుమార్, అఫ్జల్ బాబా, కుక్క మనోజ్, సంతోష్, సల్లులతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు కూరగాయల సాగు చేపట్టాలి

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, మార్చి 18 అక్షరం న్యూస్:** రైతులు కూరగాయల సాగు చేపట్టాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా మండలంలోని ఉషన్నపల్లి గ్రామంలో ని రైతులకి వేసవిలో కూరగాయల సాగు పై మెలకువలు మరియు ఉద్యాన శాఖ వివిధ ఉద్యాన పంటలపై అందిస్తున్న సబ్సిడీలు మీద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న కార్యక్రమాల గురించి మరియు అందిస్తున్న సేవలు గురించి రైతులకు వివరించారు అదేవిధంగా ఉద్యాన విశ్వవిద్యాలయం చేపడుతున్న ఉద్యాన కార్యక్రమాల గురించి రైతులకి తెలిపారు. డాక్టర్ వై వెంకన్న కీటక విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ కూరగాయలలో ఆశిస్తున్న వివిధ చీడ పీడల గురించి మరియు వాటి యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డాక్టర్ బి భాస్కర్ రావు మాట్లాడుతూ వేసవి లో సాగు చేయాల్సిన వివిధ కూరగాయల పంటల గురించి మరియు నూతన సాంకేతికతలను రైతులు కూరగాయల పంట సాగులో ఆచరించాలని తెలిపారు. శ్రీ మహేష్ ఉద్యాన అధికారి పెద్దపల్లి జిల్లా మాట్లాడుతూ ఉద్యాన శాఖ అందిస్తున్న వివిధ సబ్సిడీలు అనగా డ్రిప్పు, స్ప్రింక్లర్స్, మల్చింగ్ షీట్స్, కూరగాయల నారు శాశ్వత పందిర్లు మరియు షెడ నెట్స్ పైన సబ్సిడీ సమాచారాన్ని రైతులకు తెలిపారు. శ్రీ నాగార్జున వ్యవసాయ అధికారి శ్రీరాంపూర్ మండల్ మాట్లాడుతూ వ్యవసాయ విభాగం అందిస్తున్న వివిధ స్కీముల గురించి తెలిపారు. డాక్టర్. టీ వినోద్ కుమార్, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ కి అనుగుణంగా రైతులు కూరగాయలు సాగు ను చేపట్టాలి అని వేసవి లో కూరగాయల సాగు చేపట్టడానికి కావాల్సిన సదుపాయాలను అందించే ఉద్యాన శాఖ సబ్సిడి లను ఉపయోగించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉష అన్న పెల్లి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## జాతీయ రహదారి పక్కన కంప చెట్లను తొలగించరా..

### వాహనదారుల ఇక్కట్లు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 18 (అక్షరంన్యూస్)**

రాజమండ్రి జాతీయ రహదారిపై తల్లాడ మిట్టపల్లి మార్గంలో ఇరువైపులా కంప చెట్లు చెత్తాచెదారం పెరిగి వాహనచోదకులకు ఇబ్బందికరంగా మారిందని వాహన చోదకులు వాపోతున్నారు, ద్విచక్ర వాహనదారులకు కళ్ళల్లో కంప చెట్లు గుచ్చుకునేలా ప్రమాదకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రహదారిపై ప్రయాణం అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుందని, ఎదురుగా వాహనాలు వస్తే పక్కకు జరిగితే ముళ్ళు గుచ్చుకుంటున్నాయని, కళ్ళు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు, భారీ వాహనాలు వచ్చినప్పుడు పక్కకు తప్పుకోవాలంటే ముళ్ళకంచెలు పెరిగి రహదారి కమ్మేయడంతో ఎటు పోవాలో అర్థం కానీ పరిస్థితి ప్రమాదాలు జరిగే అవకాశం పొంచి ఉంది, ఆర్ అండ్ బి అధికారులు ఇకనైనా స్పందించి రహదారి వెంట ఉన్న ముళ్లపదలను చెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వైరా లయన్స్ క్లబ్ కు అవార్డులు పంట..






### ఫస్ట్ బెస్ట్ జోన్ చైర్మన్ గా పెనుగొండ ఉపేంద్రరావు
### సెకండ్ బెస్ట్ జోన్ చైర్మన్ గా యు. వరలక్ష్మి
### సెకండ్ బెస్ట్ అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు
### సెకండ్ బెస్ట్ కోశాధికారిగా మరికంటి రాంగోపాల్
### ఉత్తమ సేవలకు 10 అవార్డులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 18 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ కు ఉత్తమ సేవలకు గాను10 సేవా అవార్డులు లభించాయి జూలై నుండి మార్చి వరకు వైరా లయన్స్ క్లబ్ 150 సేవా కార్యక్రమాలకు పైగా నిర్వహించి రీజియన్ లో ఉత్తమ స్థానంలో నిలిచింది క్యాలెండర్ ఈవెంట్స్ యువత సాధికారిక అవార్డ్స్ ,హంగర్ రిలీఫ్ విద్యార్థులకు ఆర్థిక చేయూత, కంటి కార్నియా సేకరణ, దీనితో పాటుగా కుట్టు మిషన్లు,ల్యాప్టాప్ లు,బ్యానర్ ప్రజెంటేషన్ దయాబెటిస్ సేవా కార్యక్రమాలకు అవార్డులు లభించాయి. ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన రీజియన్ 5 మీట్ లో రీజియన్ చైర్మన్ డి.పి.సి రావు చేతుల మీదుగా ఈ అవార్డులను క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అందుకున్నారు ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ డి. పి. సి రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ రీజియన్ జోన్ లో ఉన్న వైరా లయన్స్ క్లబ్, ఖమ్మం, కొత్తగూడెం మిలీనియం, సంపూర్ణ ,సింగరేణి శ్రీనగర్ ,తల్లాడ ,కల్లూరు 9 నెలల కాలంలో చేసిన అనేక సేవా కార్యక్రమాలకు అవార్డులు లభించాయని రానున్న మూడు నెలల కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండాలని క్లబ్ అధ్యక్షులకు సూచించారు వీటితో పాటుగా పర్మినెంట్ ప్రాజెక్టులకు కూడా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఉత్తమ జోన్ ఫస్ట్ చైర్మన్ గా పెనుగొండ ఉపేంద్ర రావు ,సెకండ్ ఉత్తమ జోన్ చైర్మన్ గా ఉంద్రు వరలక్ష్మి, ఉత్తమ సెకండ్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉత్తమ సెకండ్ బెస్ట్ ట్రెజరర్ గా మరికంటి రాంగోపాల్ అవార్డులను అందుకున్నారు, అదేవిధంగా బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డును అందించారు. వైరాలోని లయన్స్ క్లబ్బు లకు జిల్లాలో రీజియన్ లో ఉన్న క్లబ్బులకు అవార్డులు రావడం పట్ల గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అభినందించారు ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించి జిల్లాలో క్లబ్బులు సేవలందించాలని పేర్కొన్నారు. వైరా లయన్స్ క్లబ్ కు అవార్డులు రావడం పట్ల జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ తుమ్మలూరి మురళీధర్ రెడ్డి జిల్లా డిసి మదన్మోహన్ రేపాల డాక్టర్ వసుంధర దేవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వై. బుచ్చి రామారావు మాదినేని సునీత, గజ్జల కృష్ణమూర్తి నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, లయన్స్ సభ్యులు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, మాదినేని దుర్గాప్రసాద్, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున రావ్, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, రాయపూడి వెంకటేష్, నూకల అన్నపూర్ణ, గద్దె నీరజ, పుష్పలత, చింతోజు సీత, కన్యధారి అనుమాయమ్మ, జాల మహాలక్ష్మి, చెరుకూరి శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, నల్లమోతు లక్ష్మీనారాయణ, పిచ్చి రెడ్డి, నంబూరి రామారావు, నంబూరి శ్రీనివాసరావు, పోలా శ్రీనివాసరావు, తాళ్లపల్లి కృష్ణ, మిట్టపల్లి రమణ, మిట్టపల్లి శివ తదితరులు అభినందన లు తెలియజేశారు.




# ఇందిరమ్మ కాలనీలో సిపిఎం నాయకుల పర్యటన

**జ్యోతి నగర్. ఎన్టీపీసీ మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



2వ డివిజన్ ఇందిరమ్మ కాలనిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు నిర్మించాలి సిపిఎం పార్టీ రెండో డివిజన్ శాఖ ఆధ్వర్యంలో రెండవ డివిజన్ ఇందిరమ్మ కాల నీలో స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ బృందానికి సమస్యలు విన్నవించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దాదాపు 15 స%శీ%వత్సరాలుగా ప్రజలు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేని కారణంగా ఇండ్ల నుండి వెలువడే డ్రైనేజీ నీరు రోడ్ల పైననే నిల్వ ఉంటుంది.అనేక మార్లు మున్సిపల్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందిఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది కొన్ని ఏరియాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసి రోడ్డు వేయలేదు రోడ్డు వేసి డ్రైనేజీ వేయలేదు ఇందిరమ్మ కాలనీలో కొన్ని లైన్లలో రోడ్లు వేసినప్పటికి అది మొత్తంగా 30% శాతం కు మించలేదు ఇంకా 70% శాతం రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయవలసి ఉంది సోషల్ మీడియాలో రెండో డివిజన్ మొత్తం అభివృద్ధి అయినట్టు చూపిస్తున్నారు కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి స్థానిక ప్రజలు అంతర్గత రోడ్లు డ్రైనేజీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మిషన్ భగీరథ పైప్లైన్ ఈమధ్యలే వేసినప్పటికీ ఈరోజు వరకు తాగునీరు అందించడం లేదు ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వార్డులను సందర్శించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఇక్కడ ప్రజలను కదిలించి సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని అన్నారు ఈ సర్వే కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్య దర్శి ఎం రామాచారి జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి నాయకులు టి రవీందర్ అక్కపాక శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం


**పెద్దపల్లి టౌన్ మార్చి 18 అక్షరం న్యూస్**



జిల్లా సమగ్ర అధికారుల సముదాయ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో పనిచేయుచున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు మరియు డేటా ఎంట్రీ చేయుటకు డిసిగ్నేటెడ్ చేయబడిన సిబ్బందికి ఇహెచ్ఎంఐసి. ఇ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ పైన శిక్షణా కార్యక్రమమును నిర్వహించారు ఆరోగ్య కేంద్రం లకు వచ్చే రోగుల వివరములను డెజిట లైజేషన్ చేయుటకు ఈ పోర్టల్ ఏర్పాటు చేయడమైనది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ. పి. మాడ్యూల్ పై శిక్షణ ఇచ్చుటకు మౌనిక ఎఫ్. ఎం. ఎస్. సపోర్ట్ ఇంజనీర్ మరియు మహేందర్ డిస్ట్రిక్ట్ డేటా మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళు ఎన్నేళ్లు...

### 12 ఏళ్లయినా నీటి సరఫరా లేదు..
### ఉత్సవ విగ్రహం లామారిన మల్లవరం వాటర్ ట్యాంక్...
### 12 లక్షలు వృధా
### నీరు విడుదల చేస్తే పైపులు పగిలిపోతున్నాయి..
### అంత నాణ్యమైన పైపులు వేశారా..
### ట్యాంక్ పైకి ఎక్కటానికి ఏర్పాటు చేస్తా మెట్లు పగిలిపోవడంతో..మంచం కోళ్లు అడ్డం పెట్టారు..
### ఇది నాణ్యతా ప్రమాణాలతో కట్టిన వాటర్ ట్యాంక్..
### మల్లవరం గ్రామంలో నీటి ఎద్దడి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి తల్లాడ/ 18 (అక్షరంన్యూస్)**



నీటి ఎద్దడిని తీర్చాలని 12 సంవత్సరాల క్రితం 12 లక్షల రూపాయల వ్యయంతో ట్యాంకు నిర్మించారు, నీళ్లు వదిలితే పైపులు పగిలిపోతున్నాయని, నీటిని నింపటమే వదిలేశారు, గ్రామస్తులు ట్యాంక్ పూర్తయింది కదా తమ బాధలు తొలగిపోతాయని ఆశించారు. వారి ఆశలు అడియాసలే అయ్యాయి, గత 12 ఏళ్లుగా నీటిని ఎప్పుడు విడుదల చేస్తారా అని ఎదురు చూడడమే వారికి మిగిలింది. గ్రామంలో రెండు బావులు ఉన్నాయి, ఒక భావిద్వారా గ్రామంలో నీటి సరఫరా జరిగేది భావి చుట్టూ కాంగ్రెస్ చేయడం తో నీటి జలలు తిరిగిపోయాయి, నీటి నిల్వ లేకుండా పోయింది, అధికారులు పర్సంటేజీ ల కోసం కాంక్రీట్ చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు, మరొక బావి ఉంది దాన్ని నిండా నీళ్లు ఉంటాయి కానీ ఆ బావికి మోటర్లు అమర్చి గ్రామంలో నీటిని సరఫరా చేయొచ్చు, కానీ గ్రామస్తులు ఎన్నిసార్లు మొత్తుకున్నా అధికారులు స్పందించడం లేదు ఆ బావికి మోటర్లు అమర్చి నీటిని సరఫరా చేయడం లేదు, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బావికి మోటర్లు అమర్చి గ్రామంలో నీటి సరఫరా చేయాలని, వాటర్ ట్యాంక్ ద్వారా గ్రామస్తులకు నీళ్లు అందించాలని వేసవి ఎద్దడిని గుర్తించి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఇండ్ల స్థలాల కోసం పోరాటాలు తప్పవు..

**జిల్లా మహాసభలు గొప్పగా నిర్వహించాలి..**
**జర్నలిస్టుల గుర్తింపు పై సీఎం వ్యాఖ్యలను బలపరుస్తున్నాం..**
**టి యు డబ్ల్యు జే (ఐ జేయు )**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ**
**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 18 (అక్షరంన్యూస్)**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిటిషన్ కార్డులు, హెల్త్ కార్డుల సమస్యలపై పోరాటాలు చేయక తప్పదని టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ అన్నారు. మంగళవారం వైరాలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మం జిల్లా టి యుడబ్ల్యూజే ఐజేయు మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆ సంఘం ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో నిర్వహించేందుకు నాయకత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా రామ్ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐ జె యు ఆధ్వర్యంలో గొప్ప గొప్ప పోరాటాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు జర్నలిస్టుల సమస్యలపై ఐజేయు నాయకత్వంలో పోరాటాలు జరుగుతున్నాయని టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధంగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. ఒక గొప్ప సంఘంలో పనిచేస్తున్న మనం క్రమశిక్షణతో ఉండాలని విలువలతో కూడిన జర్నలిజాన్ని అలవర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా మహాసభలు రాజకీయ చైతన్యం కలిగిన గొప్ప గొప్ప నేతలను అందించిన వైరాలో నిర్వహించాలని సంఘం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ సొంత పట్టణమైన వైరాలు జరగబోతున్న మహాసభలు గొప్పగా నిర్వహించాలని ఆయన సంఘ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. .... నిజమైన జర్నలిస్టుపై సీఎం వ్యాఖ్యలను బలపరుస్తున్నాం...

పస్తుత పరిస్థితుల్లో కొంతమంది జర్నలిస్టుల పేరుతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని నిజమైన జర్నలిస్టులను జర్నలిస్టు సంఘాలు గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం ద్వారా నిర్ధారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తమ సంఘం బలపరుస్తుందని రామనారాయణ పేర్కొన్నారు. విలువలతో

కూడిన జర్నలిజం బలపడాలని జర్నలిస్టులు క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్నందున తమ గౌరవాన్ని తాము నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. అందుకే సంఘ సభ్యత్వం ఇచ్చే సందర్భంలో ఆ జర్నలిస్టు యొక్క గుణగణాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున సభ్యత్వం సంఖ్యను చూపించుకోవడం ముఖ్యం కాదని విలువలు ఉన్న జర్నలిస్టులను చేర్చుకోవడం ద్వారా మంచి విలువలు ఉన్న సంఘంగా మనకున్న గుర్తింపు దెబ్బతినకూడదని ఆయన అన్నారు. అవసరమైతే సీఎం సూచించినట్లు నిజమైన జర్నలిస్టులకు తమ సంఘం గుర్తింపు కార్డులను కూడా ఇస్తుందని ఆయన అన్నారు. కొంతమంది జర్నలిస్టులు సాటి జర్నలిస్టుల మీద పోరాటాలు చేస్తున్నారని ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వాల మీద తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంలో జర్నలిస్టులను ఆటో డ్రైవర్లు ట్రక్ డ్రైవర్లతో సమానం చేసిందని అటువంటి మౌలికమైన సమస్యలపై పోరాడాలని ఆయన అన్నారు. మహాసభలకు సంబంధించి కార్యాచరణ ఏ విధంగా ఉండాలి సబ్ కమిటీలు వేసుకోవడంతో సహా అనేక సూచనలు చేశారు ఈ సందర్భంగా రామ్ నారాయణ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు ఇంకా రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులతో కలిసి జిల్లాలోని నియోజకవర్గ ఇన్చార్జిలకు సభ్యత నమోదు పుస్తకాలను అందజేశారు. ఇళ్ల స్థలాల సమస్యను రాష్ట్ర కమిటీ ఎప్పుడు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కరించాలని కోరుతున్నామని అందరికీ ఇండ్ల స్థలాలు



సాధించడమే లక్ష్యంగా పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. హెల్త్ కార్డు విషయంలో
ఇటీవలే హెల్త్ మినిస్టర్ ను కలిసి రాష్ట్ర నాయకత్వం చర్చించామని ఒక జర్నలిస్టుకు సంబంధించి కార్పొరేట్ వైద్యం చేయించి హెల్త్ కార్డు పై సుమారు 5 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఖాదర్ , ఖమ్మం నగర అధ్యక్షులు మైస పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దీన్, తాతా శ్రీనివాసరావు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఏపూరి రాజారావు, , కొత్త వెంకటేశ్వరరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు దాసరి శ్రీనివాసరావు పులి కృష్ణార్జునరావ్ మోటపోతులు బాబురావు ప్రసన్నన్ వైరా డివిజన్ నాయకులు అక్కిశెట్టి రవితేజ, గొల్లమందల విజయ్, డి.సీతారాములు, లక్ష్మణాచారి గోవిందా చారి, బహుదూర్, రవీందర్ అబ్బురి హరి, శ్రీకాంత్, హతావుల్లా ప్రేమ్ కుమార్ ,కృష్ణ, శ్రీకాంత్, మహేష్, సామినేని శ్రీనివాసరావు, మధిర డివిజన్ నాయకులు యోగి, పి. బాలస్వామి, పాలేరు డివిజన్ నాయకులు నాగేశ్వరరావు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాయపూడి ఉషాకు అభినందించి,సన్మానించిన.. ఆర్యవైశ్య మండల పట్టణ కమిటీ.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)**



ఇటీవల మైసూర్ దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పారాయణం పోటీల్లో వైరాకు చెందిన ప్రముఖ వ్యాపారి రాయపూడి నారాయణ రావు సతీమణి రాయపూడి ఉష బంగారు పతకం సాధించింది.. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల పట్టణ కమిటీ ఆమెను ఘనంగా సన్మానించారు.. ఆర్యవైశ్య సంఘం మండల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ధారా వెంకటకృష్ణ, మండల పట్టణ కార్యదర్శులు కొల్లా రాంబాబు, జల్లా అవినాష్, కోశాధికారులు సముద్రాల మురళి కృష్ణ, చల్లా వెంకటరమణ లు ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు.. అదేవిధంగా ఆర్యవైశ్య ప్రముఖులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వైరా నుండి ఈ బంగారు పతకం సాధించిన వారు నలుగురు అందులో ముగ్గురు ఆర్యవైశ్యులు కావటం ఎంతో గర్వంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు..డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కొప్పురావూరి వెంకటేశ్వరరావు మిట్టపల్లి సత్యం బాబు, నూకల శ్రీనివాసరావు ( వాసు), గజ్జల కృష్ణమూర్తి వజినే పల్లి చక్రవర్తి నూకల ప్రసాద్ కొణతాలపల్లి సుబ్బారావు వనమా చిన్ని తదితరు పెద్దలు ఆమెకు అభినందనలు తెలిపారు.

## రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం చేస్తున్న ముగ్గురుపై కేసు నమోదు.. పోలీస్ కమిషనర్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (అక్షరంన్యూస్)**



రియల్ ఎస్టేట్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ అమాయకుల నుండి లక్షల రూపాయల దోచుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం ప్రాంతంలోని సర్వే నెంబరు 42/%జు,42/జుజు% లో తమకు సంబంధం లేని పలు ప్లాట్ల పై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించి మోసం చేసిన మానుకొండ శ్రీనివాస్ (ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట) తల్లాపల్లి రాజగిరి, (ఖమ్మం టౌన్) సిలివెరూ రవి (శ్రీనివాస్ నగర్, ఖమ్మం) ప్రాంతానికి చెందిన ఈ ముగ్గురు కలసి 5 లక్షల రూపాయల వరకు మోసం చేశారని, అదేవిధంగా మరో ఇద్దరు నుండి 25 లక్షల వరకు తీసుకొని మోసం చేశారని ఖమ్మం పార్శిబందం ప్రాంతానికి చెందిన వినుకొండ మరియన్న ఫిర్యాదు చేయడంతో సీసీయస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు విచారణ జరిపినట్లు తెలిపారు. ఝఖ్యంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా వున్నది లేనిది క్షేత్రస్ధాయిలోకి వెళ్లి పరిశీలించుకోవాలని సూచించారు. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు/ భూమి యాజమానలు ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే ప్లాట్లను మరొకరికి జిపిఏ చేసి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ పెంపు పట్ల ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు

### బీసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మ ల లక్ష్మణ్ గౌడ్

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-17(అక్షరం న్యూస్)**



బీసీలకు 42% విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల రంగాలలో రిజర్వేషన్ పెంచి శాసనసభలో బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం పట్ల బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో బీసీలు అభివృద్ధి చెందాలంటే 42 శాతం రిజర్వేషన్ అనివార్యమని తెలిపారు. ఇది సామాజిక న్యాయ సాధన దిశలో ఇది ఒక చారిత్రక ముందడుగుగా చెప్పుకోవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్ మండల అధ్యక్షులు కాలేరు రాజన్న కార్యదర్శి ధర్పల్లి రాజేశం అక్కపల్లి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ తోనే బీసీ లకు న్యాయం

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి**
**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-17(అక్షరం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి అన్నారు మంగళవారం స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాడం పైమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ మాట్లాడుతూగతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి చేయని విధంగా బీసీ లకు 42శాతం రిజర్వేషన్ చేయడమనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని చట్ట సభల్లో ప్రవేశ పెట్టీ చట్ట బద్దత చేయడం చారిత్రాత్మకం అన్నారుగత ప్రభుత్వం 29 శాతంగా బీసీ రిజర్వేషన్ ను అమలు చేసింది ,కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొదటి సారిగా కుల గణన చేసి బీసీ ల లెక్క తేల్చి గత ప్రభుత్వం 37 శాతం రిజర్వేషన్ ను శాసన సభలో ఆమోదించి గవర్నర్ కి పంపగా దాన్ని ఆపేసి ఇప్పుడు 42 శాతం చేయడం గర్వకారణం అన్నారు.ఈ బిల్లు ద్వారా బీసీ లకు విద్య ఉద్యోగం రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుంది అన్నారు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి మరియు బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి ఉన్న ప్రభాకర్ గౌడ్ మంత్రివర్గం కు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ముస్తాబాద్ మండల బీసీ సామాజిక వర్గం తరపున తెలియజేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు వైస్ చైర్మన్ వెలుముల రా%శీ%రెడ్డి. మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు బీసీ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు,.

## పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్వినింగ్ కార్యక్రమం




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 18 అక్షరం న్యూస్**

:రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి మాదవి సూచన మేరకు మండలంలోని పెగడపల్లి ఉన్నత పాఠశాల సముదాయ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల సమ్మిళిత కార్యక్రమం నిర్వహించారు ముందుగా పెగడపల్లి ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఎంఈఓ మహేష్ అంకంపల్లి మరియు మడిపల్లి కాలనీ ప్రాథమికొన్నత పాఠశాలల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పూలగుచ్చాలను అందించి మేళతాలలతో ఘనంగా ఆహ్వానించినారు.

తదుపరి పాఠశాలలో డిజిటల్ విధానంలో నిర్వహించబడుతున్న బోధనాభ్యాస ప్రక్రియలను ప్రత్యక్షంగా వీక్షించారు, ప్రయోగశాలను సందర్శించి ఆసక్తితో సంబంధిత అధ్యాపకులను అనేక అంశాలను అడిగి తెలుసుకున్నారు.

తరువాత నిర్వహించిన క్రీడాల్లో ఉత్సాహంగా పాల్గొని, బహుమతులను స్వీకరించి, అల్పాహారం సేవించి తమ తమ పాఠశాలలకు వెళ్లిపోయారు .

ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను ఆకర్శితులను చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం గా మండల విద్యాధికారి పేర్కొన్నారు.

ప్రయివేటు పాఠశాలల కంటే మెరుగైన సదుపాయాలు ప్రభుత్వం మన పాఠశాల లో కూడా కల్పించిందని ప్రధానోపాధ్యాయులు కోటేటశ్వర్రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంకంపల్లి ప్రధానోపాధ్యాయులు కర్నె రాజు, మడిపల్లి కాలనీ ప్రధానోపాధ్యాయులు కదారి నవీన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులలో ఎక్సైజ్ పోలీసులుఆకస్మిక తనిఖీ ..

**30 వేల రూపాయల విలువైన కల్తీ మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం...**
**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/వైరా మార్చి 18 (అక్షరంన్యూస్)**



వైరా మండలం గన్నవరం గ్రామంలో బెల్ట్ షాప్ మద్యం దుకాణాలను ఎక్సైజ్ సీఐ మమతా రెడ్డి ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీ చేశారు. బెల్ట్ షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన 30 వేల రూపాయల విలువైన కల్తీ మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కిరాణా షాపులో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న దార మల్లికార్జునరావు అనే వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మమతారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేని లైసెన్సు లేని దుకాణాలలో మద్యం విక్రయాలు నిర్వహించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐ మమత రెడ్డి , ఎస్ఐ రత్న ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వంతారాలో సింహం పిల్లలతో మోదీ.



గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించిన విషయం తెలిసిందే. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఽంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు.ఇవాళ జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన స్కాన్‌లులు మొదలైన వాటితో కూడిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

## మహా రాజకీయాల్లో కాకరేపుతున్న సర్పంచ్ హత్య కేసు.. మంత్రి పదవికి ధనంజయ్ ముండే రాజీనామా



మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మంత్రివర్గంలోని కీలక నేత తన పదవికి రాజీనామా చేశారు. పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న ధనంజయ్ ముండే రిజైన్ చేశారు. సర్పంచ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో సీఎం ఫడ్నవీస్ సూచనల మేరకు ధనంజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఆయన రాజీనామాను తాను ఆమోదించినట్లు సీఎం తెలిపారు. అనంతరం ఆ రాజీనామా పత్రాన్ని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పంపినట్లు మీడియాకు తెలిపారు. కాగా, బీడ్ సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్‌ను డిసెంబర్ 9న కొందరు దుండగులు కిడ్నాప్ చేసి హత్య చేశారు. ఈ హత్య స్థానిక రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ హత్య కేసులో మంత్రి ధనంజయ్ ముండే సహాయకుడు వాల్మీక్ కరాడ్ పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. దీంతో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీడ్ జిల్లా పోలీస్ స్టేషన్‌లో ఉన్న నిందితుడిని మంత్రికి అత్యంత సన్నిహితుడైన బాలాజీ తండాలే కలవడం చర్చకు దారితీసింది. ఈ ఘటన రాజకీయంగానూ వేడి పుట్టించింది. ఈ క్రమంలో ధనంజయ్‌పై ప్రతిపక్షాలతో పాటు పలువురు మహాయుతి నేతలు సైతం విమర్శలు చేస్తున్నారు. దర్యాప్తు అధికారులు, స్థానిక రాజకీయ నేతలు కుమ్మక్కయ్యారని ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) నేతలు ఆరోపిస్తున్నారు. దర్యాప్తులో పారదర్శకత కొరవడిందని, మంత్రి ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఫడ్నవీస్ మంత్రి ధనంజయ్‌ను రాజీనామా చేయమని కోరినట్లు తెలుస్తోంది. సీఎం సూచన మేరకు ధనంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం.

## రష్యాపై ఆంక్షలు ఎత్తివేసే దిశగా ట్రంప్ సర్కార్ అడుగులు



రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో ముందు నుంచీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. రష్యాపై ఇప్పుడు మరింత ప్రేమను చూపిస్తున్నారు. యుద్ధం ముగింపు మాత్రమే కాకుండా మాస్కోతో సంబంధాలను మరింత బలపరచుకోవాలని ఆశిస్తున్నారు. ఇందులో భాగంగా రష్యాపై ఆంక్షలను ఎత్తివేసేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రపంచ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ ఆంక్షలను తొలగించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలిసింది. రష్యాకు చెందిన కొన్ని సంస్థలు, వ్యక్తులకు ఉపశమనం కల్పించే దిశగా ట్రంప్ సర్కార్ చర్యలు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఇందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను రూపొందించాలని విదేశీ వ్యవహారాలు, ట్రెజరీ మంత్రిత్వ శాఖలను వైట్ హౌస్ ఆదేశించినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. దీనిపై రష్యన్ ప్రతినిధులతో అమెరికా అధికారులు చర్చలు జరిపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్టు సమాచారం.

# బర్డ్‌ఫ్లూపై కలెక్టర్




బళ్లారి(బెంగళూరు): ఏవియస్ ఇన్‌ఫ్లూఎంజా (బర్డ్‌ఫ్లూ) అనేది పక్షుల్లో వైరస్ వల్లకలిగే వ్యాధి అని, ఇది అంటు వ్యాధి కాదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా అన్నారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణంగా చల్లని ప్రాంతాల నుంచి వలస పక్షులు సంతానోత్పత్తికి వచ్చినప్పుడు వాటి రెట్టలు, ఈకలు, నోరు, కళ్ల నుంచి వచ్చే స్రావాల ద్వారా వ్యాప్తి చెందే అవకాశంఉందని ఈ వ్యాధి పక్షులకు వ్యాపిస్తుందన్నారు.ప్రజలు మాంసం, గుడ్లను 70డిగ్రీల వద్ద కనీసం 30నిమిషాలు ఉడికించినప్పుడు వైరస్ నాశనం అవుతుందన్నారు. మాంసం, గుడ్లను బాగా ఉడికించి తినాలన్నారు. జిల్లాలో తొలిసారిగా ఫిబ్రవరి23న కురేకుప్ప పౌల్ట్రీ బ్రిడింగ్‌లో పెంచిన ఆసిల్, కావేరి జాతుల కోళ్లలో చికెన్ ఫ్లూ లక్షణాలు కనిపించాయి. కొన్ని చోట్ల చనిపోయాయి. చనిపోయిన కోళ్ల నమూనాలను తదుపరి పరీక్షల కోసం బెంగళూరు లోని ఐఏహెచ్ , వైబీహెచ్‌కి పంపారు. భోపాల్‌లోని ఐసీఏఆర్ నేషనల్ హై సెక్యూరిటీ యూనియన్ డీసీజ్ లాబోరేటరి నుంచి ధ్రువీకరించిన కేసు నివేధించబడిన తర్వాత బర్డ్‌ఫ్లూగా ప్రకటించారు. మార్గదర్శకాల ప్రకారం 2400 కోళ్లను శాస్త్రీయంగా పారేసినట్లు తెలిపారు. జిల్లాలోని కోళ్లు, బాతులు వలస పక్షులు అసాధారణంగా చనిపోతే వెంటనే సమీపంలోని పశువైద్య విభాగానికి సమాచారం ఇవ్వాలని జిల్లాపంచాయితీ ముఖ్యకార్యనిర్వహణాధికారి మహ్మద్ హారిస్ సుమేర్ అన్నారు. దరోజీ సరస్సు ప్రాంతానికి వివిధ రకాల పక్షులు వలస వస్తాయి. ఈ విషయాన్ని పర్యవేక్షిస్తున్నామని ఆయన అన్నారు

అధికారుల సూచనలు.. జిల్లాలో ఏవియస్ ఇన్‌ఫ్లూఎంజా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులను ఇప్పటికే ఆదేశించారు. కోళ్లలో ఏవైనా అసాధరణ మరణాలు కనిపిస్తే వెంటనే పశుసంవర్ధక శాఖకు తెలియజేయాలని గ్రామపంచాయితీత పరిధిలోని కోడి మాంసం గుడ్లు అమ్మకాల దుకాణాల్లో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను సక్రమంగా పారవేసేందుకు చర్యలు తీసుకోవాలని కోళ్లఫాంల యజమానులను ఆదేశించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పశు సంవర్ధక, పశువైద్య సేవల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హనుమంత నాయక్ కరబారి, అసిస్టెంట్ డైరెక్టర్ డా.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ వేధింపులు..

### చెప్పుతో కొట్టిన మాజీ సీఎం కుమార్తె



అస్సాం: అస్సాం మాజీ ముఖ్యమంత్రి ప్రఫుల్ల కుమార్ మహంత కుమార్తె తన ఇంట్లో పనిచేసే డ్రైవర్‌పై దాడి చేసింది. మద్యం మత్తులో సదరు డ్రైవర్ తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని, తనను మాటలతో దుర్భాషలాడాడని ఆమె ఆరోపించింది. ఈ మేరకు అతడిని చెప్పుతో కొట్టి బుద్ధి చెప్పింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియోలో.. సదరు వ్యక్తి ఆమె ముందు మోకరిల్లుతున్నట్లు కనిపిస్తుంది. తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఆ మహిళ.. డ్రైవర్‌ను చెప్పుతో కొడుతుంది. ఈ ఘటన డిస్పూర్ లోని ఎమ్మెల్యేల గెస్ట్‌హౌస్ లోపల జరిగినట్లు తెలుస్తోంది. సదరు వ్యక్తి గత కొన్నేళ్లుగా తన తండ్రి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని ఆమె తెలిపింది. అయితే, నిత్యం మద్యం తాగి వచ్చి తనతో దురుసుగా ప్రవర్తించేవాడని ఆరోపించింది. ఈ విషయమై గతంలో అనేకసార్లు అతడిని హెచ్చరించినట్లు తెలిపింది. అయితే, సోమవారం రోజు అతడు ఫుల్‌గా తాగి వచ్చి తన డోర్ కొట్టాడని, అందుకే అతడికి ఈ విధంగా బుద్ధి చెప్పినట్లు మహంత కూతురు వివరించింది.

## కృష్ణా జలాల కోసం ఆంధ్రాకు తమిళనాడు అధికారులు..



చెన్నై: నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేలా కృష్ణ జలాల నిర్వహణ రుసుము చెల్లించేందుకు రాష్ట్ర అధికారులు త్వరలో ఆంధ్ర రాష్ట్రం వెళ్లనున్నారు. రాజధాని నగరం చెన్నై ప్రజల దాహార్తి తీర్చేలా నదీజలాల ఒప్పందంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రం కండలేరు డ్యాం నుంచి ప్రతి ఏడాది 12 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంది. కానీ, ఇప్పటివరకు ఒప్పందం మేరకు నీటిని విడుదల చేసిన దాఖలాలు లేవు. 2023-24వ సంవత్సరంలో 2.41 టీఎంసీలు, 2024-25వ సంవత్సరంలో 2 టీఎంసీల నీరు మాత్రమే విడుదల చేశారు. ఈ నీటిని పొందేందుకు, ప్రతి ఏడాది నిర్వహణ రుసుముగా రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు చెల్లిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 4 టీఎంసీల నీరు వదలాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 టీఎంసీలు మాత్రమే అందింది.

మిగిలిన 2 టీఎంసీల నీరు పొందితే, నగర ప్రజలకు వేసవిలో అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా చేసే అవకాశముంది. అందువల్ల, ఆ నీటిని పొందేందుకు జలవనరుల శాఖ చర్యలు చేపట్టింది. ఆ శాఖ అధికారుల బృందం త్వరలో ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లనుంది. ఆ సమయంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిర్వహణ రుసుము చెల్లించనున్నట్లు చెన్నై మండల జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

## ఉత్తరాదిలో మూడో భాష ఏది..? కేంద్రానికి తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రశ్న



జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య ఒకరకంగా యుద్ధమే జరుగుతోంది. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తోంది. తమిళనాడు ప్రభుత్వం నిర్ణయంపై పలు వర్గాల నుంచి మద్దతు లభిస్తుండగా.. మరికొంతమంది వ్యతిరేకిస్తున్నారు. తమిళనాడులో విద్యార్థులకు మూడో భాషను నేర్చుకోవడానికి ఎందుకు అనుమతించడం లేదని కొందరు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. మూడు భాషల ఫార్ములాను తాను వ్యతిరేకిస్తున్నట్లు స్టాలిన్ మరోసారి స్పష్టం చేశారు.

'తమిళనాడు విద్యార్థులు మూడో భాషను నేర్చుకునేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారంటూ మమ్మిల్ని ప్రశ్నిస్తున్నారు. మరి ఉత్తరాదిలో మూడో భాషగా దేనిని నేర్పుతున్నారో మాత్రం చెప్పరెందుకు..?. అక్కడ రెండు భాషలను మాత్రమే బోధిస్తున్నట్లయితే ఇక్కడ మాత్రం మూడు భాషాలను నేర్చుకోవాల్సిన అవసరం ఏముంది..?' అని కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని సీఎం స్టాలిన్ నిలదీశారు. త్రిభాషా సూత్రం ప్రకారం ఉత్తరాదిన ఏ భాష నేర్పిస్తున్నారో చెప్పాలని కేంద్రాన్ని స్టాలిన్ డిమాండ్ చేశారు. మరోవైపు, స్టాలిన్ కుమారుడు, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ సైతం ఇదే అంశంపై కేంద్రాన్ని నిలదీశారు. జాతీయ విద్యావిధానం ముసుగులో కేంద్రం తమపై హిందీ భాషను బలవంతంగా రుద్దుతోందని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. తాము మాత్రం ఎప్పటికీ జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయబోమని ఆయన తేల్చిచెప్పారు.

## విపశ్యన ధ్యానం కోర్సుకు వెళ్లనున్న కేజ్రీవాల్.. పదిరోజుల పాటూ అక్కడే..!



ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం పార్టీ కార్యకలాపాలకే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన 'విపశ్యన ధ్యానం కోర్సు'కు వెళ్లనున్నట్లు తెలిసింది. పది రోజుల పాటూ ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఇందుకోసం ఆయన పంజాబ్‌లోని హొషియార్‌పుర్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మార్చి 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఆయన ధ్యాన కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలిసింది. కాగా, గతంలోనూ కేజ్రీ పది రోజులపాటూ విపశ్యన ధ్యానం చేసిన విషయం తెలిసిందే. 2023 డిసెంబర్‌లో హొషియార్‌పుర్‌లోని ధ్యాన కేంద్రంలోనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి ఆయన అక్కడికి వెళ్లనున్నారు. విపశ్యన మెడిటేషన్ అనేది పురాతన భారతీయ ధ్యాన పద్ధతి. ఇందులో అభ్యాసకులు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోడానికి కోర్సు పూర్తయ్యేవరకు పదిరోజుల పాటు ఎవరితో మాట్లాడకుండా ఉంటారు. అలాగే అభ్యాసన కేంద్రం నుంచి బయటకు రావడం అనేది ఉండదు. బయటివ్యక్తులకు ఇందులో ప్రవేశం ఉండదు. కాగా, కేజ్రీవాల్ చాలా కాలంగా విపశ్యన ధ్యాన సాధన చేస్తున్నారు. గతంలో బెంగళూరు, జైపూర్‌తోసహా అనేక ప్రాంతాల్లో ఆయన ధ్యానం సాధన చేశారు.